

# సూర్య

దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 24 అక్టోబరు 2025 పేజీలు 8


## మహబూబ్‌నగర్ - ధోన్ సెక్షన్‌ల మధ్య

# విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థ

### - ఆమోదించిన రైల్వే మంత్రిత్వ శాఖ




**మహబూబ్‌నగర్ సూర్య న్యూస్:** మేడ్చల్ - ముదే?డ్ సెక్షన్ మధ్య ప్రాజెక్టుకు దాదాపు రూ.193.26 కోట్లు మరియు మహబూబ్ నగర్ - ధోన్ సెక్షన్ మధ్య దాదాపు రూ.122.81 కోట్లు వ్యయం అవుతుందని అంచనా . రైల్వే మంత్రిత్వ శాఖ మేడ్చల్–ముదే?డ్ %ు% మహబూబ్ నగర్ - ధోన్ సెక్షన్ ల మధ్య ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ను మెరుగుపరచడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించింది. మేడ్చల్ - ముదే?డ్ మధ్య ఈ ప్రాజెక్టుకు అంచనా వ్యయం దాదాపు రూ. 193.26 కోట్లు మరియు మహబూబ్ నగర్ - ధోన్ మధ్య దాదాపు రూ. 122.81 కోట్లు. ప్రస్తుతం, 1%శ 25 ఖు% సామర్థ్యంతో విద్యుత్ ట్రాక్షన్ అందుబాటులో నున్న ఈ వ్యవస్థను 2 %శ 25ఖు% విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థగా పెంపు చేసే ప్రతిపాదనను ఇప్పుడు రైల్వే మంత్రిత్వ శాఖ ఆమోదించింది. విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థను పునరాభివృద్ధి చేయడంలో ప్రధానంగా సర్క్యూట్ బ్రేకర్ల మార్పు, స్విచ్చింగ్ స్టేషన్లు మరియు ప్రస్తుత వ్యవస్థలో అదనపు కండక్టర్లను వ్యవస్థాపించడం ఉంటాయి. ఈ ప్రాజెక్టుల పరిధి ఎక్కువ భాగం తెలంగాణ రాష్ట్రంలో మరియు కొద్ది మేరకు ఆంధ్రప్రదేశ్ %ు% మహారాష్ట్ర రాష్ట్రాలలో విస్తరించి ఉంది. మేడ్చల్ - ముదే?డ్ విభాగం 225 రూట్ కిలోమీటర్ల దూరం మరియు మహబూబ్ నగర్ - ధోన్ విభాగం 184 రూట్ కిలోమీటర్ల విస్తారంతో దేశంలోని ఉత్తర మరియు దక్షిణ ప్రాంతాలను తెలంగాణ రాజధానినగర ప్రాంతంతో అనుసంధానించే సింగిల్‌లైన్ విభాగాలు. మన్మాడ్ - ముదే?డ్ - ధోన్ విద్యుదీకరణ ప్రాజెక్టులో భాగంగా ఈ కీలకమైన విభాగాల విద్యుదీకరణ పూర్తయింది. ట్రాక్షన్‌లో మార్పు లేకుండా ప్యాసింజర్ మరియు సరుకు రవాణా రైళ్లు సజావుగా నడపడానికి ఇది సహాయపడింది. రైల్వే మంత్రిత్వ శాఖ ఆగస్టు, 2023లో ముదే?డ్ - మేడ్చల్ %ు% మహబూబ్‌నగర్ - ధోన్ సెక్షన్ల మధ్య డబ్లింగ్ పనులను ధోన్ బైపాస్‌లైన్‌తో పాటు మంజూరు చేసింది మరియు పనులు ఇప్పటికే ప్రారంభించబడి వేగంగా కొనసాగుతున్నాయి. సికింద్రాబాద్ - మహబూబ్ నగర్ మధ్య సెక్షన్ డబ్లింగ్ పనులు విద్యుదీకరణతోసహా విజయవంతంగా పూర్తయ్యాయి మరియు గౌరవనీయులైన ప్రధాన మంత్రి 2023 ఏప్రిల్‌లో జాతికి అంకితం చేశారు. ఇప్పుడు, మేడ్చల్ - ముదే?డ్ మరియు మహబూబ్‌నగర్ - ధోన్ డబ్లింగ్ సెక్షన్ సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి మరియుమరిన్ని రైళ్లను నడపడానికి సహాయపడుతుంది. మెరుగుపరచబడిన ఎలక్ట్రిక్ ట్రాక్షన్ సిస్టమ్ అధిక వోల్టేజ్‌తో విద్యుత్ సరఫరాను అందిస్తుంది తద్వారా అధిక వేగంతో

మిగతా 2లో

## నాణ్యమైన పత్తి తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందండి

### - కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్:** పత్తి కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన పత్తిని తీసుకుని వచ్చి సరైన మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం నారాయణపేట జిల్లా ఊట్కూ రు మండలం నిడుగుర్తి రైతు వేదిక లో పత్తి రైతులకు కపా స్ కిసాన్ యాప్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ రైతులు పత్తిని ఎండబెట్టి తేమ 8 నుండి 12 శాతం మధ్యలో ఉన్న పత్తిని తీసు కొని వెళ్ళాలన్నారు. అత్యధి కంగా 8 శాతం తేమ ఉంటే రూ.8110 కు అంతకుమించి పెరిగే ఒక్కొక్క శాతానికి 81 రూపాయలు ధర తగ్గుతుంద న్నారు. అలాగే ఏఈఓ లాగిన్ లో మొబైల్ నెంబరు అప్డేట్ చేసుకోవాలని తెలిపారు. రైతు బంధు లాగిన్ లో రైతు మొబై ల్ నెంబరు ఒకటే డైరెక్ట్ గా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చునీ, రైతులకు అమ్మకాలు సులభ తరం అయ్యేందుకు ఈ నిర్ణ యం తీసుకున్నట్లు ఆమె చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. సదస్సులో వరి కొనుగోలు గురించి కూడా అవగాహన కల్పించారు. ఈ సదస్సులో జిల్లా వ్యవ సాయ అధికారి జాన్ సుధా కర్, మండల తహసిల్దార్ చింత రవి, మండల వ్యవసాయ అధికారి గణేష్ రెడ్డి, ఎంపీడీవో, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంతి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

### - ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, వంటశాల, నిల్వ గదులు తదితర విభాగాలను పరిశీలించి, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపిన ఎవరినీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని వారు హెచ్చరించారు. కలెక్టర్ ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. రోజువారీ మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అని ఆరా తీశారు. ఆహార పదార్థాల నిల్వలు, పరిశుభ్రత, వంట సామాగ్రి పరిస్థితి వంటి అంశాలను పూర్తిగా తనిఖీ చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ విద్యార్థులతో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భవిష్యత్తులో మంచి స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు గౌరవం తెచ్చిపెట్టాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో పాఠశాల వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తే లక్ష రూపాయల చొప్పున బహుమతి అందజేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి విద్యార్థులకు సూచించారు. సమస్యలను అధిగమించి విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపుకు అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యానందించేందుకు కృషి చేయనున్నట్లు

మిగతా 2లో

## నిరుపేదలకు వరం కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి




**చిన్న చింతకుంట సూర్య న్యూస్** నిరుపేదలకు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు వరము లాంటిదని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ అన్నారు గురువారం మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే నివాస గృహంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ 21 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల ఆడపడుచుల తల్లిదండ్రులకు అండగా కళ్యాణ లక్ష్మి కళ్యాణలక్ష్మి షాది ముబారక్ పథకాలు నిలుస్తున్నాయన్నారు రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వము పెద్దపేట వేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె ఎల్లన్న మండల గిర్దవర్ తిరుపతయ్య అమీర్ అహ్మద్ మండల కాంగ్రెస్ నాయకులు ఎద్దుల మధుసూదన్ రెడ్డి వెంకటేష్ అనిల్ రెడ్డి ఎస్ వెంకటేష్ జైపాల్ రెడ్డి మహమూద్ రాఘవేందర్ రెడ్డి శేఖర్ కొండారెడ్డి సురేష్ భరత్ కుమార్ రెడ్డి మొయిన్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 అక్టోబరు 2025

## విద్యుత్ ట్రాక్షన్ వ్యవస్థ

(మొదటిపేజీ తరువాయి)

మరియు ఎక్కువ సామర్థ్యంతో రైళ్లను నడపడానికి సహాయపడుతుంది. మెరుగైన వోల్టేజ్ నియంత్రణతో, వోల్టేజ్ హెచ్చు తగ్గులు ఉండవు , రైళ్లకు స్థిరమైన వోల్టేజ్‌ను సులభతరం చేస్తాయి. ఈ2 %ఇ% 25 కె.వి విద్యుత్ వ్యవస్థలో సర్క్యూట్ లోపాలను అధిగమించి నిరంతర విద్యుత్ ఆపరేషన్ కూడా అందిస్తుంది. ట్రాక్షన్ సబ్‌స్టేషన్ల అంతరాన్ని పెంచవచ్చు మరియు తద్వారా అవసరమైన సబ్‌స్టేషన్ల సంఖ్య తక్కువగా ఉంటుంది. ఈ వ్యవస్థ ప్యాసింజర్ మరియు సరుకు రవాణా రైళ్లు రెండింటినీ మరింత సమర్థవంతంగా సజావుగా నడపడంలో సహాయపడుతుంది

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. పిల్లల భవిష్యత్తు పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వం నుండి సరిపడా రేషన్ సరఫరా జరుగుతోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని. అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, వంట సిబ్బందికి బియ్యాన్ని ఒకరోజు ముందే శుభ్రం చేసి సిద్ధం చేయాలని, వంట గది పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. స్టోర్ రూమ్, కూరగాయల నిల్వ గదులను పరిశీలించి శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. సమయాన్ని వృథా చేయకుండా విద్యపై దృష్టి పెట్టాలనీ, ఎన్ని ఇబ్బందులు ఉన్న విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని అర్థం చేసుకొని ఉపాధ్యాయులు బోధించాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని యాదమ్మ, స్థానిక తహసిల్దార్ ఇబ్రహీం, పాఠశాల ప్రిన్సిపల్ వీరభద్రం, హాస్టల్ వార్డెన్ కృష్ణవేణి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లెల్ల రాములు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శాన్వాస్ ఖాన్, రాహుల్, రేష్మ బేగం, జంగయ్య, తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో మాజీ సైనికుడు మృతి



**మద్దూరు సూర్య న్యూస్.** మండలం జాదరావుపల్లి తాండకు చెందిన మాజీ సైనికుడు ఆంజనేయులు(42) బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించాడని ఆయన భార్య మేఘమాల తెలిపారు. 2004లో అస్సాం రైఫిల్ పారా మిలిటరీ యూనిట్‌లో జాయిన్ అయ్యి విధులు నిర్వహిస్తుండేవాడు. 2014లో మణిపూర్ రాష్ట్రంలో జరిగిన ఐఈడి బ్లాస్టింగ్ ప్రమాదంలో కుడి కాలు పూర్తిగా కోల్పోవడంతో చికిత్స అనంతరం ఇంటి దగ్గరే ఉండేవాడని ఆమె తెలిపింది. భార్యతో పాటు కుమారుడు ఉన్నాడు. అతడి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వము ఆదుకోవాలని బంధువులు మరియు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సొంత నిధులతో వీధిలైట్లు ఏర్పాటుచేసిన స్వప్నభాస్కర్



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కోదండరామ స్వామి ఆలయ ద్వారానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ సొంత నిధులతో లైట్లు ఏర్పాటు చేశారు అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు లైట్లు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారుతెలిపారు

## పదో తరగతి పరీక్ష ఫీజు షెడ్యూల్ విడుదల

**మహబూబ్ నగర్ సూర్య న్యూస్ :** తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ గురువారం ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

# నా చివరి రక్తపుచుక్క ఉన్నంతవరకు కార్యకర్తల కోసం సేవచేస్తాను

**- దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకే న్యాయవాది వృత్తిని వదిలి వచ్చాను**

**- బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు.లి**

**- దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**



**చిన్న చింతకుంట సూర్య న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాలకు వచ్చానని దేవరకద్ర నియోజక వర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు నరేందర్ చారి ఎండి వాహీద్ జి మధు పి శివరాజ్ బత్తుల పెద్ద మాసన్న, చిన్న మాసన్న, కె. రమేష్, టి. చంద్ వీరితోపాటు పెద్ద ఎత్తున యువకులు, 50 మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేరిన వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలు, ముఖ్యంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ఎన్నో ప్రతిష్టాపకమైన సంస్థలను దేవరకద్ర నియోజకవర్గంలో స్థాపిస్తూ, నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్ అన్న నాయకత్వాన్ని మెచ్చి, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ నా చివరి రక్తం చుక్క ఉన్నంతవరకు కార్యకర్తల కోసం పనిచేస్తాననీ దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలకు వచ్చానని, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేస్తున్నానని, పారిశ్రామికంగా వెనుకబడ్డ దేవరకద్ర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, పరిశ్రమలను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో పనిచేస్తున్నానని, అందులో భాగంగా బ్రహ్మోస్ మిస్సైల్ తయారీ యూనిటీ సంబంధించి అధికారులు స్థల పరిశీలన చేశారని, రెండు రోజుల క్రింద ముఖ్యమంత్రి గారిని కలిసి ఈ విషయంపై చర్చించానని, మిస్సైల్ యూనిట్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఉచితంగా భూమిని ఇచ్చేందుకు అంగీకారం తెలిపారని, త్వరలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ ఇక్కడ ఏర్పాటు అవుతుందని, అడ్డాకులకు డ్రై పోర్ట్ రాబోతుందని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దుప్పల్లి గ్రామంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదటి విడతలో దుప్పల్లి గ్రామానికి 50 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని, రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ, 500 లకే సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, రెండు లక్షల రుణమాఫీ చేశామని, దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ పై సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సంఘం కార్యదర్శి ఖాజమైనోద్దీన్ శ్రీ కురుమూర్తి స్వామి లిఫ్ట్ చైర్మన్ రాజ వర్ధన్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరాటే శ్రీను మండల నాయకులు తిరుమల్ రెడ్డి ఖాజభాయి తదితరులు పాల్గొన్నారు

## స్టేట్ వేరోస్ కార్పొరేషన్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలోని బఫర్ గోదామును జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా నిర్వహించి, ధాన్యం ఎల్లప్పుడూ మంచి నాణ్యతతో ఉండేలా పర్యవేక్షిస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. ఇటిక్యాల మండలంలోని స్టేట్ వేరోస్ కార్పొరేషన్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీలోని బఫర్ గోదామును జిల్లా కలెక్టర్ అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ధాన్యం గోదామును పరిశీలించి, ధాన్యం నిల్వ వ్యవస్థ పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. గోదాంలో నిల్వ ధాన్యం నాణ్యతను క్వాలిటీ మిషన్ ద్వారా జాగ్రత్తగా పరిశీలించి, నాణ్యత కలిగిన ధాన్యాన్ని మాత్రమే నిల్వ చేయాలన్నారు. మాగ్నిఫైయింగ్ గ్లాస్ ఉపయోగించి ధాన్యంలో రంగుమార్పు ఉన్నవి గుర్తించి, వాటిని నిల్వ చేయకూడదని తెలిపారు. తేమశాతంను తప్పకుండా పరిశీలించాలని ఆదేశించారు. ఓపిఎంఎస్(ఆన్లైన్ ప్యాడీ మానేజ్మెంట్ సిస్టం)లో ఎప్పటికపుడు అప్‌డేట్ చేయాలన్నారు.గోదాం నిల్వ విధానం కూడా అన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని అన్నారు. జిల్లాలో దాదాపు 40 వేల టన్నుల ధాన్యం గోదాములో నిలువలుగా ఉన్నందున, ఇతర జిల్లాలకు తరలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, టెక్నికల్ ఆఫీసర్ సుబ్బన్న, గోదాము మేనేజర్ నాగరాజు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ విత్తనాలపై రాజకీయ గ్రహణం.రైతుల పక్షాన రోడ్డెక్కిన బిజెపి

**- రైతులకు అన్యాయం జరుగుతే సహించేది లేదు మండల అధ్యక్షుడు దేశముని పరిసరాముడు.**

**- అధికారులు తగిన చర్యలు తీసుకొని అర్హులకు విత్తనాలు అందివ్వాలి. మాజీ అధ్యక్షుడు భీమేష్ రెడ్డి.**

**- కేంద్ర ప్రభుత్వ పథకాలు పక్కదారి పడితే సహించేది లేదు జలాల్ శివుడు.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలో రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నూనె విత్తనాల ఉత్పత్తి ప్రోత్సాహక కార్యక్రమం రాజకీయ వివాదంగా మారింది. రైతులకు 100 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించగా, స్థానికంగా కాంగ్రెస్ నేతలు రాజకీయ కక్షతో పంపిణీకి అడ్డంకులు సృష్టిస్తున్నారని బీజేపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో రైతుల పక్షాన నిలిచిన భారతీయ జనతా పార్టీ నాయకులు మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు దేశమోని పరుశరాముడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు లభించాల్సిన ప్రయోజనాలను రాజకీయ కక్షతో అడ్డుకోవడం దారుణం. కేంద్రం రైతు సంక్షేమం కోసం ప్రయత్నిస్తుంటే, కాంగ్రెస్ రైతు వ్యతిరేక విధానాన్ని అవలంబిస్తోంది. ఇలాంటి చర్యలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు అని హెచ్చరించారు. కార్యక్రమంలో %బాజ% మోర్చా రాష్ట్ర కార్యదర్శి జలాల్ శివుడు, జిల్లా కార్యదర్శి బెళ్లే తిరుమల్ యాదవ్, జిల్లా నాయకులు పదర భీమేష్ రెడ్డి, బద్దుల ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి పిల్లి నాగరాజు, మార్కండేయ, బోల్లె జగన్, విజయ్, పిల్లి రాముడు తదితరులు పాల్గొన్నారు.రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి మద్దతు తెలుపుతూ నినాదాలు చేశారు. వీరంతా ఒకే మాట చెప్పారు. రాజకీయాల కంటే రైతు జీవితం ముఖ్యం రైతు ఉత్పత్తిని అడ్డుకునే కుట్రలు మానండి నినాదాలు చేస్తూ తమ ఆవేదనను ప్రభుత్వానికి నివేదించారు. రైతులంతా ఒక్కటే అనే భావనతో ప్రభుత్వ పెద్దలు గుర్తించుకుంటే మంచిదని రైతులు ప్రభుత్వానికి గుర్తు చేశారు.

## ప్రారంభమైన"ఉపాధి"గ్రామసభలు



**నవాబుపేట్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద 2026-27ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన పనుల కార్యాచరణను ఉపాధి హామీ పథకంలో గుర్తించిన 266పనులలో ఆయా గ్రామాలలో ఏ పనులను చేపట్టాల్లో అనే అంశంపై గ్రామస్తుల ద్వారా తీర్మానం చేయుటకై, మొదటి గ్రామ సభలను గురువారం నుండి ప్రారంభమైనవి, తొలిరోజు మండల పరిధిలోని చౌడూర్, పోమాల, హజిలాపూర్, ధర్పల్లి, జంగమయ్యపల్లి, గురుకుంట గ్రామాలలో నిర్వహించినట్లు ఎంపీడీవో జయరాం నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పెద్దలు, ఉపాధికార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యపై పట్టు సాధించాలి : ఎచ్ ఎం.భారతి



**నారాయణపేటజిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** విద్యార్థులు సాంకేతిక విద్యపై పట్టు సాధించాలని నారాయణపేట మండలం జాజాపూర్ ఉన్నత పాఠశాల ఎచ్ ఎం.భారతి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ పాఠశాలలో ఏబుక్ఆన్ డిజిటల్ లార్నింగ్ పుస్తకాలను విద్యార్థులకు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ ఏ బుక్ఆన్ డిజిటల్ లర్నింగ్ పుస్తకాలు ఆరో తరగతి నుండి 9వతరగతి వరకు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పుస్తకాలలో డాటా సైన్స్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ థింకింగ్ మరియు డిజిటల్ సిటిజన్షిప్ అనేఅంశాలు ఉన్నాయని తెలిపారు. ఆ అంశాలను విద్యార్థులకు తెలియజేసినచో నేటి సమాజంలో శాస్త్ర రంగంలో అభివృద్ధి చెందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ మంగళ మధుసూదన్ హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ ప్రతాప్ నరసింహ నిర్మలా శశిరేఖ శిరీష శ్రీదేవి పాల్గొన్నారు

## బోరు వేసిన దాతను సన్మానించిన చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి



**చిన్న చింతకుంట సూర్య న్యూస్ :** శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం అమ్మాపురం గ్రామ సమీపంలోని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని దాతలు గురువారం నూతనంగా బోర్ వెయ్యడం జరిగింది దాదాపుగా 3 ఇంచుల వరకు వాటర్ రావడం జరిగింది ఉదయం ఆలయ పాలకమండలి చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి దాతలు కలిసి బోర్ బండి దగ్గర అర్చకులు సత్యనారాయణ పూజారి పూజా కార్యక్రమం నిర్వహించారు మంచినీరు పుష్కలంగా పడినందుకు దాతలు ఎంతో సంతోషించారు వారికి ఆలయ చైర్మన్ మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు బోరు వేయించిన వారు వెంకటరమణ గౌడ్ సూర్య విష్ణు కిరణ్ పటేల్ బుర్ర రాజేశ్వర్గౌడ్ సి రాములు గౌడ్ వీరికి శ్రీ కురుమూర్తి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆ స్వామి వారిని కోరడం జరిగిందని ఆయన తెలిపారు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శివానంద చారి భక్తులు పాల్గొన్నరు

# సన్న, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించాలి
- తహసిల్దార్ కార్యాలయం కోసం స్థల పరిశీలన
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**చిన్నంబావి సూర్య న్యూస్:** ఎఫ్ఏక్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా వరి కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ చిన్నంబావి మండల పరిధిలోని దగడపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. సన్న రకానికి ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తున్న నేపథ్యంలో తప్పనిసరిగా సన్నాలను గుర్తించడం నేర్చుకోవాలన్నారు. సన్న, దొడ్డు రకాలకు వేర్వేరు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. శిక్షణలో నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకున్న వారికి మాత్రమే కేంద్రాలను కేటాయించాలని, శిక్షణ పై ఆసక్తి లేని వారికి కొనుగోలు కేంద్రాలను కేటాయించవద్దని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్ లు మాత్రమే సెంటర్ లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీల్లేదని ఆదేశించారు. ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో సరైన సమయంలో మాత్రమే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్వెస్టర్లు పంటకోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్లో ఉండేలా చూసుకోవాలన్నారు.

***తహసిల్దార్ కార్యాలయం కోసం స్థల పరిశీలన..***

చిన్నంబావి మండల తహసిల్దార్ కార్యాలయం కోసం మండల కేంద్రంలో కలెక్టర్ స్థల పరిశీలన చేశారు. మండల కేంద్రంకి సమీపంలో ఉన్న 19గుంటల ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించి తాసిల్దార్ కార్యాలయం ఏర్పాటుకు కావలసిన సదుపాయాలు, ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సాగునీటి కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డంగా నిర్మిస్తున్న అడ్డుకట్టల సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వాటిని వెంటనే తొలగించాలని సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక నాయకులు కళ్యాణ్ రావు, శేఖర్ యాదవ్, జిల్లా వ్యవసాయధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాథ్, డీసీ ఓ రాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- ఆర్డీవో కార్యాలయం ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** భూ భారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కల్వకుర్తి ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రతి మండలంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల సంఖ్య, వాటి పరిష్కార స్థితి, కారణాలు, అధికారులు తీసుకున్న చర్యలపై వివరాలు ఆర్డీవోను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ భూములు, దేవాదాయ భూముల వివరాల రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆఫీసు రికార్డులను పరిశీలిస్తూ, భూములకు సంబంధించిన డిజిటల్ రికార్డుల్లో లోపాలు లేకుండా ఉండాలని, భూస్వాముల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ భూములు, వివాదాస్పద భూముల రికార్డులు స్పష్టంగా ఉండేలా చూసుకోవాలని, ఏదైనా గందరగోళం లేదా అస్పష్టత ఉంటే వెంటనే దానిని సరిచేయాలని సూచించారు. ఆయన రెవెన్యూ సిబ్బంది, ఆర్డీవో, తహసీల్దార్లు, విఆర్వోలు అందరూ భూభారతి చట్టంలోని ప్రతీ మాడ్యూల్పై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో సాక్ష్యాధారాలు సేకరించి నిర్ణయాలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులు లేదా పౌరులు సమర్పించిన భూమి సంబంధిత దరఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. సాదాబైనమా (పట్టాదారుల హక్కుల నిర్ధారణ), పీ.ఓ.టీ (%ాతీశీశీట శీట ుఱశ్రీవ%) వంటి దరఖాస్తుల పరిశీలనను ప్రాధాన్యంగా తీసుకోవాలని, వాటిపై సమయానికి చర్యలు తీసుకోవాలన్నారు, అనంతరం కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ భూభారతి చట్టం ప్రవేశపెట్టిన ప్రధాన ఉద్దేశ్యం ప్రజల భూమి సమస్యలను వేగంగా, న్యాయంగా పరిష్కరించడం అని గుర్తు చేశారు. ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల నుండి భూమి సంబంధిత అర్జీలు స్వీకరించి వాటిని ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని అమలు చేస్తోందని చెప్పారు. అధికార వ్యవస్థలో పారదర్శకత పెరిగిందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తమ పరిధిలోని అన్ని పెండింగ్ దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, రైతులకు న్యాయం చేయడం తమ ప్రధాన బాధ్యతగా భావించాలన్నారు. భూమి వివాదాలు లేకుండా జిల్లా రికార్డులు సక్రమంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. భూభారతి వ్యవస్థ పనితీరును ప్రజలకు వేగంగా సేవలు అందించడంలో సహాయపడతాయని కలెక్టర్ బాధావత్ సంతోష్ పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# బాల్య వివాహాలు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన కార్యక్రమం



**ఐజ సూర్యన్యూస్:** నేటిసమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న బాల్య వివాహాలను మరియు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూరు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ సోమశేఖర్ రెడ్డి అధ్యక్షతన గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉత్తనూర్ నందు మండల స్టేషన్ హౌస్ ఆఫీసర్ రంజిత్ రెడ్డి సమక్షంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బాల్యవివాహాల వల్ల విద్యార్థులకు కలిగే నష్టాలను మరియు అభివృద్ధికి కలిగే అవరోధాలపై స్టేషన్ హౌస్ మాస్టర్ రంజిత్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ మాస్టర్ రంజిత్ రెడ్డి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సోమ శేఖర్ రెడ్డి , మండల విద్యాధికారి రాములు దయాల్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ నర్సింహులు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉత్తనూరు ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 అక్టోబరు 2025

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలో ఎన్నికైన విద్యార్థినికి అభినందన



**కోడేరు, సూర్య న్యూస్:** రాష్ట్రస్థాయిలో వాలి బాల్ అండర్ 19 పోటీల్లో ఎంపిక ఐన జడ్పీహెచ్ఎస్ ఎత్తం పాఠశాల పూర్వ విద్యార్థిని సింధు ని పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు గతంలో పాఠశాలలో పని చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు కురుమయ్య అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల తరుపున గురువారం విద్యార్థి సింధు మరియు వారి తండ్రి సాయిరాం ని శాలువాతో సన్మానించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాల పూర్వ విద్యార్థి సింధు రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో ఎంపిక కావడం పట్ల పాఠశాల తరపున సంతోషం వ్యక్తం చేస్తూ ఇదే విధంగా ప్రతి విద్యార్థి ఆటల పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఎంపిక కొరకు సింధును స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవేందర్, రాజేష్, జహంగీర్, రమాదేవి, పావని, జ్యోతి మరియు పాఠశాల పూర్వ వ్యాయమ ఉపాధ్యాయులు కురుమయ్య పాల్గొన్నారు.

## జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో పబ్బతి ఆంజనేయస్వామి మాలాధారణ కార్యక్రమం



**అచ్చంపేట సూర్యన్యూస్:** కార్తీక మాసం సందర్భంగా ఆరంభమైన అచ్చంపేట మండల పరిధిలో గల శ్రీశైల ఉత్తర ద్వారం అయిన శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం గురువారం రోజు ఆలయము భోగ మహేశ్వరం నందు గల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి మాల ధారణ కార్యక్రమం శ్రీ జయరాం గురుస్వామి ద్వారా మాలాధారణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఆంజనేయ స్వామి పూజా కార్యక్రమంలో ప్రారంభించి స్వామి మాలాధారణ కార్యక్రమం పాల్గొని స్వీకరించారు. నల్గొండ జిల్లా, సూర్యాపేట జిల్లా, రంగారెడ్డి జిల్లా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా, దేవరకొండ,మిర్యాలగూడ, మల్లేపల్లి, సాగర్, తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆంజనేయ స్వాములు మాల ధారణ గావించారు. ఈ మాలధారణ సందర్భంగా కొండపైన స్వాములు ఉమామహేశ్వర స్వామిని దర్శించుకొని తదుపరి భిక్షా కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం మాలాధారణ సందర్భంగా ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా మంచినీటి సమస్య గాని, వెలుతురు, స్నానాల దగ్గర, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లును ఆలయ చైర్మన్ బీరం మాధవరెడ్డి, పాలకమండలి సభ్యులు, బీరం ఆలయ ఈవో శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు, స్వయంగా పర్యవేక్షించారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కలిసి విద్యార్థులకు పాఠశాల యూనిఫార్ములు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రముఖులు "పిల్లల విద్యా ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి" అని పేర్కొన్నారు. విద్యార్థులు కొత్త దుస్తులు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంజనేయులు, ఉపాధ్యాయ బృందం, హనుమంతు నయక్, కె. శంకర్, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ మోహన్ గౌడ్, గణేష్ గౌడ్, పానం సైదులు పాల్గొన్నారు.

# క్రీడలు చదువులో అంతర్భాగం

- ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి పాండు
- విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి
- జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్
- విద్యార్థులు చదువుతోపాటు క్రీడలను సమదృష్టితో చూడాలి
- ఎంఈఓ బషీర్ అహ్మద్
- ఎస్‌జిఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ బాలుర విన్నర్ పెద్దకొత్తపల్లి , రన్నర్ నాగర్ కర్నూల్
- బాలికల విజేత కల్వకుర్తి, ద్వితీయ స్థానం తిమ్మాజిపేట

**లింగాల, సూర్య న్యూస్:** క్రీడలు చదువులో అంతర్భాగమని విద్యార్థులు





చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చు కుని ప్రణాళికా బద్ధంగా చదువుకుంటూ క్రీడలలో రాణించాలని ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి పాండు, ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 బాలుర, బాలికల విభాగాలలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను వారు ప్రారంభించారు. జిల్లాలలోని 20 మండలాల నుండి 20 బాలుర, 20 బాలికల జట్లు తరపున విద్యార్థినీ విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి వచ్చారు. ఆయా పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న, క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ ద్వారా ప్రదర్శించిన గౌరవ వందనాన్ని ముఖ్య అతిథిగా హాజరైన వారు స్వీకరించారు. స్థానిక పాఠశాల గజిస్టర్ హెడ్మాస్టర్ నిరంజన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఒలంపిక్ కాగడ ద్వారా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల దశనుంచే క్రీడల పట్ల ఆసక్తి కనబర్చి చదువుతో పాటు క్రీడలను సమదృష్టితో చూడాలన్నారు. శారీరక ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. క్రీడల వల్ల ఏకాగ్రత పెరిగి లక్ష్యసాధనకు మార్గం సుగమ మవుతుందని అన్నారు. మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాలలోని అంబటి పల్లి హైస్కూల్లో లో పటిష్ఠాత్మకంగా జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించడం వల్ల ఈ ప్రాంతంలో క్రీడాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. క్రీడల వల్ల విద్యార్థులలో పోటీతత్వం, చదువుపై ఆసక్తి పెరగడంతో పాటు సమిష్టి కృషి నాయకత్వ లక్షణాలు అలవరుతాయని అన్నారు. సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే శ్రమించే తత్వం, పట్టుదల పెంపొందించుకుని చదువు, క్రీడలలో రాణించాలని అన్నారు. గెలుపోటములు సహజమని ప్రతి ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి గెలుపు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయని అన్నారు. క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ ప్రశాంతమైన వాతావరణంలో పోటీలు జరిపిస్తూ ఈ ప్రాంత ప్రతిష్టను మరింత పెంచిన నిర్వాహకులు గెజిటెడ్ హెడ్మాస్టర్ నిరంజన్ ను పలువురు అభినందించారు. విద్యార్థులలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి బాలుర, బాలికల విభాగాలలో నిర్వహించిన ఈ పోటీల్లో బాలుర విభాగంలో మొదటి స్థానం పెద్దకొత్తపల్లి మండలం,ద్వితీయ స్థానం నాగర్ కర్నూల్ మండలం జట్లు, బాలికల విభాగంలో మొదటి స్థానం కల్వకుర్తి మండలం ద్వితీయ స్థానంలో తిమ్మాజీపేట మండలం సాధించగా విజేతలకు ట్రోపి,ధ్రువ పత్రాలను అందజేసినట్లు నిర్వాహకులు జిహెచ్ఎం నిరంజన్ వెల్లడించారు. ఈ జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సీతారాం నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, ఎంఈఓ బషీర్ అహ్మద్, పిడీ, పిఈటి జిల్లా అధ్యక్షులు నిరంజన్, ఆర్గనైజేషన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పిడి నరేందర్, ప్రభాకర్ రావు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- సన్నాళ్లకు రూ.500 బోనస్
- వరి ఏ గ్రేడ్ రకం రూ.2,389,బీ రకం 2,369
- తహశీల్దార్ శ్రీనివాస్,ఏఓ సుదర్శన్ గౌడ్,ఏపీఎం బస్వరాజ్



**కృష్ణ సూర్యన్యూస్:** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తాము పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని తహశీల్దార్ శ్రీనివాస్,ఏఓ సుదర్శన్ గౌడ్,ఏపీఎం బస్వరాజ్ అన్నారు. మండలంలోని గుడేబల్లూర్,మురహరి దొడ్డి,ముడుమాల్ గ్రామాలల్లో ఐకేపీ అధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్, ఏఓ, ఏపీఎం,ఇంచార్జ్ ఎంపీడీవో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2 వేల 389, బి గ్రేడ్ రకం ధాన్యానికి రూ. 2 వేల 369లను ప్రభుత్వం కేటాయించిన్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం సన్నవడ్లకు క్వింటాలకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా రైతులు వరి కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు వరిధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలను పాటించాలని పలు సూచనలు సలహాలు సూచించారు. రైతులు దళారులను నమ్మివద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించి గిట్టుబాటు ధర పొందాలని వెల్లడించారు. కావున ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో విజయలక్ష్మి, ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు రాకేష్, కృష్ణమూర్తి, వాకిటి నారాయణ, ప్రతాప్, కృష్ణ, మహిళా సంఘం గ్రామ అధ్యక్షురాలు పార్వతమ్మ, శంకరమ్మ,మల్లమ్మ, పంచాయతీ కార్యదర్శులు, జీపీఓలు, ఏఈఓలు, వివోఏలు మహిళా సంఘ సభ్యులు,ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్డర్ చెక్ పోస్ట్ లు ఏర్పాటు -జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** ఖరీఫ్ సీజన్ సందర్భంగా వరి ధాన్యాన్ని ఇతర రాష్ట్రాల నుండి నారాయణపేట జిల్లాలోకి రాకుండా 06బోర్డర్ చెక్పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ ఉండే పోలీస్, రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి అని జిల్లా ఎస్పీ శ్రీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం తెలంగాణ రాష్ట్రం, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నారాయణపేట జిల్లా పరిధిలో 6 బార్డర్ చెక్పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని 1) జలాల్పూర్ చెక్ పోస్ట్, 2) కాన్కుర్తి చెక్ పోస్ట్, 3) కృష్ణ బ్రిడ్జ్ చెక్పోస్ట్, 4) చేగుంట చెక్పోస్ట్ 5) ఉజ్జల్లి చెక్పోస్ట్, 6) సమస్తాపూర్



చెక్ పోస్టు దగ్గర ఉండే పోలీస్ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని సూచించారు. అలాగే పిడి ఎస్ రైస్ ఇతర రాష్ట్రాలకు తరలించకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజలు, వ్యాపారస్తులు పొరుగు రాష్ట్రం నుంచి వచ్చే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయరాదని తెలిపారు. అలాగే పోలీసు అధికారులు బార్డర్ గ్రామాలపై నిఘా ఏర్పాటు చేసి వరి ధాన్యంతో ఉన్న వాహనాలు జిల్లాలోకి రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. తనిఖీ నిర్వహించే వాహనాల నెంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు.

## స్థానిక మండల విద్య వనరుల కేంద్రంలో వంట పాత్రల పంపిణీ



**దామరగిద్ద సూర్యన్యూస్:** జిల్లా విద్యాశాఖ నుండి వచ్చిన మధ్యాహ్న భోజనం వండడానికి వంట పాత్రాలు వివిధ పాఠశాలలకు మండల విద్యాధికారి కృష్ణరెడ్డి చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులకు అందచేయడం జరిగింది. ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చిన విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్నం భోజనం వంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్య అభివృద్ధి కి కృషి చేయాలనీ ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమం లో స్థానిక జి ఎచ్ ఎం సురేష్ జెడ్ పి ఎచ్ ఎస్ దామర్ గిద్ద సత్యనారాయణ వివిధ పాఠశాలల హెడ్ మాస్టార్లు చందు జమన్, సీతారాములు, రవికుమార్, చంద్రకాంత్, సునీతబాయి,మరియు సీఆర్పీలు మహిపాల్, రాములు, నాగేందర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**దామరగిద్ద సూర్య న్యూస్:** టొబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరగిద్ద యందు పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో పొగాకు రహిత సమాజం నిర్మించడానికి పొగాకు ఉత్పత్తుల వలన సంభవించే వ్యాధులు చెడు పరిణామాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నారాయణ మాట్లాడుతూ పొగాకు వలన మనుషులకు అనేక రకాలైనటువంటి వ్యాధులు వస్తాయని,ముఖ్యంగా పొగ తాగడం వలన గుట్కా, పాన్ పరాగ్ ,మసాలా లాంటి వాటిని ఉపయోగించడం వలన క్యాన్సర్లు గుండె సంబంధమైన వ్యాధులు నోటి సంబంధమైన వ్యాధులు మొదలగునవి ఏర్పడి విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలుగా మారి నష్టపోతారన్నారు.పొగాకు నియంత్రణ లో భాగంగా పాఠశాల మరియు విద్యాసంస్థలకు 100 గజాల దూరం వరకు ఎలాంటి పొగాకు ఉత్పత్తులను అమ్మడము,కొనడం నిషేధించడమైనదన్నారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ హెల్త్ సూపర్వైజర్ కిష్టమ్మ, ప్రమీల ఆశా వర్కర్లు మహదేవమ్మ, రాధిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణమును ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న



**ఐజ సూర్య న్యూస్:** ఐజ మండలం ఉత్తనూరు గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణమును ప్రారంభించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో భాగంగా నిన్న ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి దామోదరమ్మకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఇందిరమ్మ ఇంటికి ముగ్గు పోసి నిర్మాణాన్ని మొదలుపెట్టాము అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉత్తనూరు రంగన్న, తిప్పన్న, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాముడు తదితరులు పాల్గొన్నారు.

## విద్యానిధికి తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం విరాళం

- 7 లక్షల 50 వేల రూ.ల చెక్కును కలెక్టర్‌కు అందచేసిన తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం
- విద్యా నిధికి తన మొదటి నెల జీతం ఇచ్చిన ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్



**మహబూబ్ నగర్,సూర్య ప్రతినిధి:** తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో విద్యా నిధికి 27 ప్రభుత్వ శాఖల అధికారులు నుండి సేకరించిన7 లక్షల 50 వేల రూపాయల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ విజయేందిర బోయికి అందజేశారు. అలాగే ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌తన మొదటి నెల జీతం లక్ష రూపాయల చెక్కును కలెక్టర్‌కి అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈసంవత్సరం జనవరిలో మంచి ఆలోచనతో ప్రారంభించిన మహబూబ్ నగర్ విద్యా నిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలువురిని ఆలోచింపజేస్తుంది అన్నారు. ఇప్పుడు రాష్ట్రం మొత్తం మన మహబూబ్ నగర్ వైపే చూస్తుందన్నారు. విద్యా నిధి వల్ల వచ్చే ప్రతి రూపాయి కూడా పేద విద్యార్థుల విద్య కోసం ఖర్చు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. విద్యా నిధి కి వచ్చిన విరాళాల ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదువుతున్న విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా డిజిటల్ లెర్నింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, మొదటగా నియోజకవర్గంలో 25 డిజిటల్ లెర్నింగ్ సెంటర్లు ప్రారంభిస్తున్నామని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్ హబ్ గా అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల ఉంది కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, మా అందరి కృషి తోటి మూడు ఇంజనీరింగ్ కళాశాలలను మహబూబ్ నగర్ కు తీసుకు వచ్చామని ఆయన చెప్పారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి శతశాతం అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, 32 మంది విద్యా వాలంటీర్లు ను నియమించి వారి ద్వారా విద్యార్థులకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది అని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ లోని మూడు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎప్సెట్ మరియు నీట్ ఎంట్రెన్స్ టెస్ట్ కోసం శిక్షణ ఏర్పాటు చేశామని గత సంవత్సరం అద్భుతమైన ఫలితాలు వచ్చాయని ఆయన చెప్పారు. పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులకు పాలిటిక్నిక్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. సామాజిక బాధ్యతగా భావించి విద్యా నిధికి విరాళాలు ఇచ్చిన టిజివో ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టి.జి.ఓ ఉపాధ్యక్షులు రామకృష్ణగౌడ్ మాట్లాడుతూ టి.జి.ఓ తరపున తమ వంతుగా మంచి సంకల్పంతో శాసన సభ్యులు విద్య అభివృద్ధికి ఏర్పాటు చేసిన విద్యానిధికి తమ వంతుగా 7,50,000 రూ.ల చెక్కును అంద చేసినట్లు తెలిపారు ఇంటర్మీడియట్ విద్య నుండి లెక్చరర్లు,ప్రిన్సిపాల్ లు 2,50,000 రూపాయలు,ఇరిగేషన్ శాఖ నుండి అధికారులు 1,25,000 రూ.లు,వైద్య ఆరోగ్య శాఖ నుండి 87,000 రూ.లు,మిషన్ భగీరథ నుండీ 81,000 రూ.లు,వెటర్నరీ శాఖ నుండి 50,000 రూ.లు,వ్యవసాయ శాఖ నుండి 40,000 రూ లు,సహకార శాఖ నుండి 16,000 రూ లు అందించారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టి.జి. ఓ) సెంట్రల్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల రామకృష్ణ గౌడ్,టి.జి. ఓ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్,కార్యదర్శి వర ప్రసాద్,ట్రెజరర్ టైటస్ పాల్,ఉపాధ్యక్షులు శ్రీను గౌడ్,డా.శశి కాంత్,జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్, ఏ.టి.ఓ తానాజీ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, వ్యవసాయ శాఖ ఏ.డి.రామ్ పాల్,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## వరిధాన్యం సేకరణ పకడ్బందీగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల ప్రతినిధి సూర్యా న్యూస్:** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు తమ పొలాల వద్దే ధాన్యాన్ని సరిగ్గా ఆరబెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చేలా సంబంధిత వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలి అన్నారు. ఈ విషయంలో ఏఈఓ లదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేశారు. ఆయా కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు, టార్పాలిన్‌లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, తేమ నిర్ధారణ యంత్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు అన్ని శనివారం వరకు పూర్తి చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వరి ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. ఆయా మండలాల్లో రైతుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎంత ధాన్యం తీసుకువచ్చే అవకాశం ఉందో పూర్తి వివరాలు ప్రణాళికబద్ధంగా సిద్ధం చేసుకోవాలన్నారు. సేకరించిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు లారీల ద్వారా తరలించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిలువ ఉంచేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గత సీజన్లో ఎదురైన సమస్యలను దృష్టిలో ఉంచుకొని, ఈసారి ముందస్తుగా తగిన ఏర్పాట్లు చేసుకొని అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, జిల్లా ఇన్చార్జి వ్యవసాయాధికారి జగ్గు నాయక్, కో-ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, మార్కెటింగ్ అధికారిని పుష్పమ్మ, డిఆర్డిఏ ఏపీడి శ్రీనివాసులు, ఎంవీఐ రాములు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్



**అలంపూర్ సూర్య న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా లేక నీటి నిల్వ వలన దోమలు పెరిగి అవి కుట్టడం వలన డెంగ్యూ వ్యాధి బారిన గురి అవుతున్నారని ముందు మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఆయన డెంగ్యూ మలేరియా కేసులపై ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కావలసిన మెడిసిన్ ఒకనెల ముందే ఇండెంట్ పెట్టాలని మెడికల్ ఆఫీసర్ను ఆదేశించారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ జ్వరం, జలుబు, దగ్గులాంటి వ్యాధులు రాకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆహారం వేడిగా ఉన్నప్పుడే తీసుకోవాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని రోగులకు సూచిస్తూ ఆసుపత్రికి వచ్చిన రోజులకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ను ఆదేశించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు మౌలిక సదుపాయాలు ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు, రోగుల రిజిస్టరు, డాక్టర్ల హాజరు పత్రాలు, ల్యాబ్ మరియు ఔషధాల నిల్వలు రికార్డులను పరిశీలించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ వైద్య కేంద్రాలపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సేవల నాణ్యతతో పాటు సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించడం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
24 అక్టోబరు 2025

## ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది - ఆవులను నిర్లక్ష్యం చేస్తే యజమానులపై ఫిర్యాదు చేస్తాం : విఎచ్‌పీ



**నారాయణపేట జిల్లా టౌన్ సూర్యన్యూస్:** ప్రాణాపాయ స్థితిలో ఉన్నఆవుకు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ గోరక్ష సభ్యులు సిబ్బంది సహకా రంతో ప్రాణం పోశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ లైన్ సమీ పంలో ఓ ఆవు బిడ్డకు జన్మని చ్చింది. ఇదే సమయంలో కడుపులో నుంచి గర్భసంచి కిందపడిపోయి ప్రాణాపా స్థితిలో కొట్టుమిట్టాడుతూ కనిపించింది. గమనించిన విశ్వహిందూ పరిషత్ బజ రంగ్దళ్ గోరక్ష సభ్యులు నారా యణపేట వెటర్నరీ అధికారు లకు సమాచారం చేరవేశారు. వెంటనే సంచార పశు వైద్య వాహనం వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సుమారు రెండు గంటల పాటు చికిత్సలు చేశారు. కడుపులో నుంచి బయటపడిన ఆవు గర్భసంచిని తిరిగి కడుపులోకి చేర్చారు. అక్కడనే సెలైన్ పెట్టి ఆవుకి ప్రాణం పోశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరి షత్ నాయకులు మాట్లాడు తూ ఎవరైనా ఆవులను యజ మానులు రోడ్లపై వదిలేస్తే అట్టి ఆవులను విశ్వహిందూ పరిషత్ స్వాధీనం చేసుకొని ఆవుల యజమానులపై ఫిర్యాదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఆవులు ప్రాణాపాయస్థితికి చేరినప్పటికీ స్పందించకపోతే ఉపేక్షించే పరిస్థితి లేదన్నారు. కాగ ఆవుకు ప్రాణం పోసిన వెటర్నరీ సిబ్బంది చంద్రశేఖర్, ఉమేష్, శివ, భీమ్ రెడ్డి లను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సత్కరించారు. కన్న శివకుమార్, డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, వడ్ల శ్రావణ్, మిస్కిన్ సందీప్, మిర్చి వెంకటయ్య, నరేష్, సతీష్ అనిల్, చక్రి, శివ, అరవింద్, నగేష్, తిరుపతి, నాని, మద్దూరు సవీన్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడుతోపాటు బిజెపి కార్యకర్తల అక్రమ అరెస్టులు ఖండించండి

**- కాంగ్రెస్ హిందూ వ్యతిరేక వైఖరిని ఎండగట్టండి**

**- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజెపిని గెలిపించండి!**

**- రఘువీర్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది**



**నారాయణపేట నారాయణ పేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని, ఇక్కడ మెజార్టీగా ఉన్న ముస్లిం ఓట్ల గురించి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మరంగా హిందూ వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తుందనీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ నిన్న నిన్నటికి నిన్న ఒక గిరిజనా తెగకు చెందిన ఒక గోరక్షకున్నీ ముస్లిం అదంతకులు దుండగులు దాడి చేసి గాయపరిచి పాతబస్తీలోకి పారిపోయినప్పటికీ రాష్ట్ర పోలీస్ యంత్రాంగం నిమ్మకు నిరెత్తినట్టు ప్రభుత్వ కలుసన్నలలో వారికి రక్షణ కల్పించ పోతుంటే, నిరసన తెలిపిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని వారి వెంబడి వెల్లిన రాష్ట్రస్థాయి నాయకుల్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారుఇటు తెలంగాణలోనూ అటు కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు చాలా స్పష్టంగా హిందూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూ ముస్లిం సోదరులను కేవలం ఓటు బ్యాంకుల గానే వాడుకునే ప్రయత్నం చేస్తుందనీ మండి పడ్డారు ఇదే తరహాలో కర్ణాటకలో కూడా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు మంత్రిగా ఉండి ఆర్ఎస్ఎస్ లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనరాదని అనడం పద్ధతి కాదన్నారు జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టి బిజెపిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఎంఐఎం చేతిలో పావుగా మారి న కాంగ్రెస్ ఇలాగే అక్రమ అరెస్టులు కొనసాగిస్తుంటే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని, హైదరాబాద్ గిజన గోరక్షకుని పైన దాడులు చేసిన పాతబస్తీ ఆగంతుకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని తీసుకోకపోతే భారతీయ జనతా పార్టీ చూస్తూ చూసి ఊరుకోదని హెచ్చరిస్తున్నామన్నారు

### ఫీజు బకాయిల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ విధానం సరికాదు

**బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** రాష్ట్రంలో ఫీజు బకాయిల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ విధానం సరిగాలేదని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.విద్యా సంస్థలతో మంత్రులు జరిపిన చర్చల్లో ఇచ్చిన మాటను అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత అన్నారు.ఇప్పటికీ బకాయిలు విడుదల చేయక పోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులతో ముక్కుపిండి ఫీజులు కట్టించుకుని సర్టిఫికెట్లు ఇస్తున్నాయని ఫీజు చెల్లించని విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలేదని అన్నారు. దాంతో ఆవిద్యార్థులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోగొట్టుకుంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బకాయిలు చెల్లించి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థుల వెంట ఉండి బిజెపి ఆందోళన చేపడుతుందని హెచ్చరించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**కల్వకుర్తి సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బంది విధులకు సమయానికి హాజరవుతున్నారా లేదా అన్నది అటెండెన్స్ రిజిస్టర్ ద్వారా పరిశీలించారు, ఆసుపత్రికి రోజువారీగా ఎంతమంది పేషెంట్లు వస్తున్నారో, వారు ఏ రకమైన వ్యాధులతో వస్తున్నారో కూడా తెలుసుకున్నారు. అవసరమైన మందులు అన్ని అందుబాటులో ఉన్నాయా అనే అంశంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోగులకు సరైన వసతులు, పరిశుభ్రత, వైద్యులు, సిబ్బంది సహకారం తగిన విధంగా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స, మందులు, పరీక్షలు వంటి సదుపాయాలు సమృద్ధిగా అందుతున్నాయా అన్నది ప్రత్యక్షంగా రోగుల నుండి తెలుసుకున్నారు, అనంతరం కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యులు కృషి చేయాలని సూచించారు, సీజనల్ వ్యాధుల



వ్యాప్తిని నియంత్రించేందుకు అవసరమైన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులు కు జిల్లా కలెక్టర్ పలు సూచన చేశారు. కలెక్టర్ వెంట తాహసిల్దార్ ఇబ్రహీం, వైద్యులు యశోద, విష్ణు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు అవగాహన సదస్సు

**- రైతులకు వరి సీజన్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**పెబ్బేరు సూర్య న్యూస్ :** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే తేమ శాతం వివరాలు రిజిస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి ధాన్యం కొనుగోలు ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. ఎఫ్ ఏ క్యూ ప్రమాణాల ప్రకారం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించేలా కొనుగోలు కేంద్రం ఇంచార్జిలు అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న,రకం. దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో నాణ్యమైన ధాన్యాన్ని గుర్తించడం నేర్చుకున్న వారికి మాత్రమే కేంద్రాలను కేటాయించాలని, శిక్షణ పై ఆసక్తి లేని వారికి కొనుగోలు కేంద్రాలను కేటాయించవద్దని కలెక్టర్ అధికారులకు తెలిపారు.



ధాన్యంలో తాలూ తరుగు లేకుండా రైతులకు సూచనలు చేయాలని, తాలు ఏమైనా ఉంటే క్లీనింగ్ యంత్రాల ద్వారా తొలగించాలని తెలియజేయాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్ లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ట్రైనింగ్ తీసుకున్న ఇంచార్జి లు, ఆపరేటర్ లు మాత్రమే సెంటర్ లలో కనిపించాలని, వేరే వ్యక్తులు ఉండడానికి వీల్లేదని ఆదేశించారు. హార్వెస్టర్లతో మాట్లాడి పంటలో గింజ పక్వానికి వచ్చినపుడే కోతలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. హార్వెస్టర్లు పంట కోసేటప్పుడు బ్లోయర్ ఆక్టివ్ మోడ్లో ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయధికారి ఆంజనేయులు గౌడ్, సివిల్ సప్లై అధికారి, కాశీ విశ్వనాధ్, డీసీ ఓ రాణి, తహసీల్దార్ మురళి గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ

**వనపర్తి టౌన్ సూర్య :** వనపర్తి పట్టణ సమీపానగల నాగవరం రైతు వేదిక నందు వనపర్తి మండలం పరిధిలోని ఐకెపి, సహకార సంఘాలు మరియు మెప్మా వరి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు వరి ధాన్యం కొనుగోలు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నాణ్యత ప్రమాణాలు గురించి వ్యవసాయ అధికారి కురుమయ్య శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ 1.చెత్త తాలు 1% 2.మట్టి పిల్లలు రాళ్లు 1% 3.చెడిపోయిన,రంగు మారిన, మొలకెత్తిన మరియు పురుగు తిన్న ధాన్యం 5% 4.పూర్తిగా తయారు కాని ధాన్యం 3% 5.తక్కువ రకం దాన్యం 6% పరిధి మించకుండా ఉండేటట్లు కొనుగోలు సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని వివరించారు.తాసిల్దార్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ సన్న రకానికి తేమ 14% దొడ్డు రకానికి తేమ శాతం 17% లోపట ఉండే విధంగా చూసుకోవాలని సూచించారువ్యవసాయ అధికారి కురుమయ్య మాట్లాడుతూ గింజ పొడవు6%ఎఎ% లోపు ఉండాలి అడ్డం2%ఎఎ%



లోపు ఉండాలి రెండింటి రేషియో 2.5%ఎఎ% మించకుండా ఉండే వాటిని సన్న రకం కింద పరిగణించాలని తెలిపారు.సన్న దొడ్డు గింజలను గుర్తించు విధానంని కేంద్రాల నిర్వాహకులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారి భూక్య నాయక్,ఏపిఎం బుచ్చన్న, వ్యవసాయ విస్తరణ అధికారులు, మహిళా సమాఖ్య కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, సహకార సంఘాల వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మరియు మెప్మా వరి కొనుగోలు కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలను కాపాడుకునే బాధ్యత విద్యార్థి సంఘాలదే - పియూవీసీ

**- పీడీఎస్‌యు 4వ రాష్ట్రసభల పోస్టర్ ఆవిష్కరణ**

**మహబూబ్‌నగర్ పియూ సూర్యన్యూస్:** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నట్లు పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ఎన్. శ్రీనివాస్ తెలిపారు. గురువారం పాలమూరు యూనివర్సిటీ పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో పీడీఎస్ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు.వీసీ మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఈ మహాసభలో వేదికగా నిలవాలని విద్యార్థులందరికీ చదువుకునే అవకాశాల కోసం వారి హక్కుల కోసం పిడిఎస్‌యు వంటి సంస్థలు ఉద్యమించడం అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ విద్యారంగాన్ని, విద్యాసంస్థలను కాపాడుకోవాల్సిన గురుతరమైన బాధ్యత విద్యార్థులదేనని అన్నారు. విద్యార్థులు కేవలం తరగతి గదులకే



పరిమితం కాకుండా సమాజాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యు జాతీయ నాయకులు ఇ.విజయ్ కన్నా, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కే పవన్ కుమార్ కార్యదర్శి సాంబశివరావు ప్రశాంత్, విజయ్, వెంకట్, శివ, వివేక్, అఖిలేష్, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఘనంగా"గ్యార్మీ"పండుగ



**నవాబుపేట్ సూర్యన్యూస్:** నవాబుపేటలో ముస్లిం సోదరులు మండల మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల"మహబూబ్ సుభాని దర్గా"గ్యార్మీ పండుగ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాడెమోని నరసింహులు, నరసింహచారి, గోపాల్ గౌడ్, ఎస్సై విక్రమ్, పుట్టి అంజయ్య, తాహేర్, మెండే శ్రీను, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సూరాపూర్ ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం



**లింగాల, సూర్య న్యూస్:** మండల పరిధిలోని సూరాపూర్ ప్రభుత్వ పాఠశాలలో దొంగలు పడ్డ సంఘటన గురువారం వెలుగు చూసింది. బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు పాఠశాలలోని తరగతి గది తాళాలు పగలగొట్టారు. విద్యార్థులకు భోజనాలు చేసే వంట సామాగ్రి, ఇతర వస్తువులను ధ్వంసం చేశారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తక్షణమే ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో పాఠశాల సిబ్బందితో పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశంలో దొంగతనం గురించి చర్చించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సమావేశానికి హెచ్ఎం పర్వతాలు, గ్రామ సంఘం, లింగాల మండల మహీళా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి ,సిసి రూప్ సింగ్ , వివోఎ యూనియన్ అద్యక్షులు కవిరామ్ మహారాజ్, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.దొంగతనం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు.

## బాల్య వివాహం పై ఫిర్యాదు.

**కోడేరు, సూర్య న్యూస్:** కోడేరు పోలీస్ స్టేషన్లో గురువారం బాల్య వివాహం పై ఐసీడీఎస్ సూపర్వైజర్ దుర్గా ఎస్సై జగదీశ్వర్ కి ఫిర్యాదు చేశారు. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఏదుల మండలం ఏదుల గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక కోడేరులో తన తాతగారి వద్ద ఉండి చదువుకుంటుంది. ఈ అమ్మాయికి పెద్దకొత్తపల్లి మండలం దేవుని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తితో ఈనెల రెండున వివాహం జరిగింది. ఇందుకు సంబంధించి అజ్ఞాత వ్యక్తి 1098 కు సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన అధికారులు బాలికను బాల రక్ష భవన్ కు తరలించారు. సంఘటనపై ఐసిడిఎస్ సూపర్వైజర్ దుర్గా మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈనెల 2న జరిగిన బాల్య వివాహంపై కోడేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని బాల్యవివాహాన్ని ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట సూర్య :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన వార్ల కృష్ణ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కరోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద బాధిత కుమారునికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు అదేవిధంగా బొల్లెద్దుల బాలరాజు రెండు వేల రూపాయలు పొడవు శ్రీనివాసులు 2000 రూపాయలు %ఎ% కాశీనాథ్ 1000 రూపాయలు మన్యం నాయక్ 1000 రూపాయలు బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గాజుల శీను రాఘవులు గాజుల శేఖర్ కటికే బుడ్డు తదితరులున్నారు

## నిఘా నేత్రాలతో నేరాలను సులువుగా గుర్తించవచ్చు

### - డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి సూర్యన్యూస్:** నిఘా నేత్రాలతో నేరాలను సులువుగా గుర్తించవచ్చని కల్వకుర్తి డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతిపేట గ్రామంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ రఘునాథ్ వైభవ్ గైక్వాడ్ ఆదేశాల మేరకు గ్రామస్తుల సహకారంతో 12 కమ్యూనిటీ సీసీ కెమెరాలను డీఎస్పీ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాలను నియంత్రించవచ్చని ప్రజలకు సూచించారు, ఒక్క సీసీ కెమెరా వంద మనుషులకు సమానమని డిఎస్పి పేర్కొన్నారు, సీసీ కెమెరాల ఏర్పాటుకు డోనర్లు ముందుకు రావాలని డిఎస్పి సూచించారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, నాయకులు హరీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాలస్వామి, గ్రామ ప్రజలు, తదితరులు ఉన్నారు.

## పాత నేరస్తులకు ఎస్సై బి నరేష్ కౌన్సిలింగ్



**తెలకపల్లి సూర్యన్యూస్:** తెలకపల్లిమండలంలోని కేంద్రంలోని వివిధ గ్రామాలకు చెందిన 34 మంది పాత నేరస్తులకు గురువారం తెలకపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.నరేష్ కౌన్సిలింగ్ చేశారు, నేరస్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా క్రమశిక్షణతో నడుచుకోవాలని, తమకుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని వివిధ అంశాలు వివరించి అవగాహన చేశారు, మళ్లీ నేరాలకు పాల్పడితే తమ కుటుంబాలు అదో గతిపాలవుతాయని హెచ్చరించారు, ఇకపై ఎలాంటి నేరాలకు పాల్పడబోమని నేరస్తులతో ఎస్సైహామీ తీసుకున్నారు, సమాజంలో చట్టపరంగా నడుచుకుని తమ జీవితాలను చక్కదిద్దుకోవాలని ఎస్సై వివరించి అవగాహన చేశారు, నేరస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని నారాయణపేట జిల్లాకు కొత్తగా నియమితులైన నూతన సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ వినీత్ ను కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ కార్యాలయంలో కలిసి వారికి స్వాగతం తెలిపి అభినందనలు తెలిపినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతల విషయం లో ప్రజలందరూ పోలీస్లతో సహకరించాలన్నారు

## గాయపడిన వ్యక్తి మృతి



**నవాబుపేట్ సూర్య న్యూస్:** గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు.ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 19వ,తేదీన మండల పరిధిలోని ఫతేపూర్ గేట్ సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## బాధ్యత కుటుంబానికి ఆర్థిక సాయం



**తెలకపల్లి సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గురువారం బాధిత ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి సహ కార్మికులు రూ.90,500 నగదు ఆర్థిక సహాయం అందజేశారు, ఈనెల 15న తెలకపల్లి కి చెందిన అచ్చంపేట డిపో ఆర్టీసీ డ్రైవర్ శ్రీశైలం(55) డిపో మేనేజర్ వేధింపుల కారణంగా గుండెపోటుతో చనిపోయిన సంగతి తెలిసిందే, డ్రైవర్ మృతదేహంతో బాధితులు గ్రామస్తులు స్థానిక బస్టాండ్ వద్ద మూడు గంటలు ధర్నా చేశారు, ఈ నేపథ్యంలో గురువారం డిపో ఆర్టీసీ కార్మికులు( మండలానికి చెందిన) రూ. 90,500 నగదు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు డిపో కార్మికులైన కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు, డ్రైవర్ శ్రీశైలం ఆకస్మిక మృతి పట్ల తోటి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు, బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అంత్యక్రియలకు అండగా నిలిచారు



**నవాబుపేట్ సూర్యన్యూస్:** బుధవారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల గ్రామానికి చెందిన చాకలి జగదీశ్ (28) అనే యువకుడు విద్యుత్‌షాక్‌తో మృతి చెందాడు.జగదీశ్ బొలెరో వాహనం నడుపుతుండేవాడు, కాగా జగదీశ్ మరణాన్నికి చింతిస్తూ"మండల బొలెరో వాహనం యూనియన్ డ్రైవర్లు,ఓనర్ల"ఆధ్వర్యంలో గురువారం అంతిమ సంస్కారానికి రూ. 45వేలు జగదీశ్ భార్య లావణ్యకు అందజేయడం జరిగింది.

## నేడు కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన



**కృష్ణ సూర్య న్యూస్ :** మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో శుక్రవారం కపాస్ కిసాన్ యాప్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా పంటకు గిట్టుబాటు ధర ను కల్పించి, సులభంగా మార్కెట్ కేంద్రాల్లో విక్రయించేం దుకు ప్రభుత్వం సరికొత్త యాప్ తీసుకొచ్చిందన్నారు. ముఖ్యంగా రైతులు ఆధార్ కార్డు లింక్ చేసిన మొబైల్ నెంబర్ తో స్లాట్ బుక్ చేసుకోని తద్వారా ఒటీపీలు నమోదు చేసి అనంతరం పత్తి పంటలు విక్రయించుకోని దిగుబడి సాధించాలని కోరారు. మరిన్ని వివరాలకై నేడు నిర్వహించే అవగాహన కార్యక్రమానికి ఆయా గ్రామాల రైతులు సకాలంలో హాజరై కపాస్ కిషన్ యాప్ పై ఏమైనా సందేహాలు ఉన్న నివృత్తి చేసుకోని యాప్ ను సద్వినియోగం చేసుకోవాలన్ని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కోరారు.

## బీసీ నాయకుల ముందస్తు అరెస్ట్



**రేవల్లి సూర్యన్యూస్:** బీసీల రిజర్వేషన్ల సాధన కోసం శుక్రవారం హైదరాబాదులోని ఇందిరాగాంధీ ధర్నా చౌకలో జరగనున్న బీసీ మహాధర్నకు, రేవల్లి మండల బిసి సంఘ నాయకులు వెళ్లకుండా గురువారం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు కాళ్ళ కురుమయ్య మాట్లాడుతూ 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత పొందాలంటే 9వ షెడ్యూల్లో చేర్చడం ఒక్కటే మార్గమన్నారు. న్యాయమైన తమ రిజర్వేషన్ల శాతం సాధించేదాకా పోరాటం కొనసాగుతుందన్నారు.శుక్రవారం జరుగుతున్న బిసి ధర్నాకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం సరైనది కాదని మండిపడ్డారు. ముందస్తు అరెస్ట్ లో యాదవ సంఘం నాయకులు, ముదిరాజ్ సంఘం నాయకులు, ఇతర సంఘాల నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి రేవల్లి పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

## 18 సంవత్సరాల పిల్లలపై సక్రమమైన విధంగా నడిపించేందుకు చర్యలు

### - మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న



**ఉండవెల్లి సూర్య న్యూస్:** 18 సంవత్సరాలలోపు పిల్లలు ఇండ్లలో గాని బయట గాని తప్పుదారి పట్టకుండా సక్రమమైన పద్ధతిలో నడిపించేందుకు యూనిసెఫ్ ఆధ్వర్యంలో గ్రామాల్లోని కమిటీలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఉండవెల్లి మండల అభివృద్ధి అధికారి తిరుపతన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో అధికారులులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నేడు అనేక అరాచకాలు హత్య ప్రయత్నం లు చోటు చేసుకుంటున్నాయని స్థానిక అధికారులు కమిటీ ద్వారా అటువంటి పై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని 13 గ్రామపంచాయతీలో 750 మంది పిల్లలు ఉన్నట్లు 42 కమిటీని ఏర్పాటు చేసి 450 మంది పిల్లలను కమిటీలో చేసినట్లు వారు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా నుంచి మండల స్థాయిలో అధికారుల ఆధ్వర్యంలో కమిటీలు శిక్షణ అందజేసి బాలికలపై ఎటువంటి దుష్ప్రచారం లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పూర్తిస్థాయిలో వారికి అవగాహన కల్పించి తల్లిదండ్రులకు బయటి వారికి ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే వాళ్ల నుంచి కూడా రక్షణ కల్పించేందుకు అన్ని ఏర్పాట్లతో పూర్తిస్థాయిలో కార్యక్రమాన్ని ప్రభుత్వ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ ఆస్మా ఏపీఎం శోభారాణి ఈసీ సౌజన్య హెల్త్ సూపర్వైజర్ స్థానిక అధికారులు పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీలు ఆశ వర్కర్లు గ్రామ కమిటీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవ చేయడం గొప్ప వరం

### సైనిక సంఘం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్



**వెల్దండ సూర్య న్యూస్.** దేశ సేవ చేయడం గొప్ప వరమని. సైనికుల సంఘం మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ గౌడ్. ఉపాధ్యక్షుడు. పురుషోత్తమా చారి. లు అన్నారు. గురువారం. మండల కేంద్రానికి చెందిన. సైనికులు ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ లో జమ్మూ కాశ్మీర్లో విధులు నిర్వహించి. మొదటిసారి సెలవుపై స్వగ్రామానికి. వచ్చిన సైనికులు. విజయ్ కుమార్. మట్ట విజేందర్ గౌడ్ లను. మండల సైనిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వారిని శాల్వాలు. పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆపరేషన్ సింధూర్ లో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన సైనికులకు ఈ భారత భూమి ఎప్పటికీ రుణపడి ఉంటుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో. భారత మాజీ సైనికులు. మండల సైనిక సంఘం జనరల్ సెక్రెటరీ. ప్రవీణ్ కుమార్ రెడ్డి. ఎగ్జిక్యూటివ్ మెంబర్ కురుమిద్ద యాదగిరి. శరత్ గౌడ్. శ్రీనివాసులు. గణేష్. విష్ణు గౌడ్. ప్రసాద్. హరీష్. పాల్గొన్నారు

## వ్యక్తి మృతి కేసు నమోదు.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వ్యక్తి మృతి చెందిన ఘటన కల్వకుర్తి పట్టణంలోని భారత్ లాడ్జిలో గురువారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, రెండవ ఎస్సై రాజశేఖర్ లు ఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పరిశీలించి, మృతికి గల కారణాలను తెలుసుకున్నారు, లాడ్జి లోని సిసి కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు, అనంతరం లాడ్జి యజమాని వెంకటేష్ గౌడ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు, మృతుడు నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ నియోజకవర్గం, కోడేరు మండలంలోని తీగలపల్లి గ్రామానికి చెందిన గోపాల మల్లయ్య (45) గా పోలీసులు గుర్తించారు. మృతుడి భార్య గత రెండు సంవత్సరాల క్రితం మరణించడంతో బయటనే పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. గోపాల మల్లయ్య మృతిపై అనుమానం ఉన్నదని పేర్కొంటూ మృతుడి తమ్ముడు గోపాల లింగం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు. ఫిర్యాదు ఆధారంగా అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి రెండవ ఎస్సై రాజశేఖర్ దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

### : జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీ కె. శంకర్





**గద్వాల సూర్య న్యూస్ :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో భాగంగా గురువారం పాఠశాల, కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు పోలీస్ వినియోగించే ఆయుధాలు పోలీసులు అత్యవసర సమయంలో ఉపయోగించే పనిముట్లపై ప్రత్యేకంగా స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు ఎస్పీ కె. శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 600 మంది విద్యార్థులు పాల్గొని పోలీసు చేసే విధులపై, పోలీసుల వినియోగించే ఆయుధాలపై, పోలీసులు బాంబులను కనుగొని పనిముట్లపై, యంత్రాలపై అదేవిధంగా దొంగలను పట్టుకునేందుకు అనువుగా ఉండే వేలిముద్రలను కనుగొనే విధానాలపై, మాదకద్రవ్యాలను, బాంబులను, పేలుడు పదార్థాలను కనుగొనే జాగిలాల పనితీరును, షీ టీం, భరోసా, ట్రాఫిక్, సైబర్ నేరాల నియంత్రణ విభాగాల పని విద్యార్థులకు సవివరంగా వివరించడం జరిగింది. జిల్లా అదనపు ఎస్పీ స్వయంగా విద్యార్థులకు ఆయుధాల పనితీరు, వేలిముద్రంలో కనుక్కునే విధానం, పోలీసు వ్యవస్థలో జాగిలాల పనితీరు పై విద్యార్థినులకు వివరించారు. పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ, వారు చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ మూడు రోజులు పాటుగా చేసే కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. అదేవిధంగా పోలీస్ శాఖ లోని వివిధ విభాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు పూర్తి అవగాహనను కల్పించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా వేధింపులకు గురయ్యే మహిళలకు షీ టీం అందిస్తున్న సేవలు, బాధిత మహిళలకు భరోసా కేంద్రం అందిస్తున్న సేవలు, సైబర్ క్రైమ్ విభాగం పనితీరు, బాధితులు సంపాదించాల్సిన హెల్ప్ లైన్, మాదాక ద్రావ్యాల పర్యావ్యసనలు, ట్రాఫిక్ నియమాలు, ఆయుధాలను వివరించే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఆయుధాలు తయారీ కేంద్రాలు, తయారీ సంవత్సరం, తయారు చేసే సంస్థ, తయారు చేసిన దేశాల పేర్లు వివరాలను వెల్లడించారు. అదేవిధంగా బాంబు స్క్వాడ్ బృందం వారు విఐపి ల సందర్శన సమయంలో రోడ్డుకు ఇరువైపులా ప్రయాణించే దారులు కల్వర్టులు హెలికాప్టర్ నిలుపు ప్రదేశాలు బాంబులు తనిఖీ చేయడం వినియోగించే పరికరాలు డీప్ సర్చ్ మెటల్ డిటెక్టర్ నాన్ లీనియర్ జంక్షన్ డిటెక్టర్ హ్యాండ్ మెటల్ డిటెక్టర్ డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్ లాంటివి విద్యార్థులకు సవివరముగా వివరించారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్. ఐ వెంకటేష్, ఆర్మ్స్, ఫింగర్ ప్రింట్, షీ టీం, భరోసా, ట్రాఫిక్, ఆంటీ డ్రగ్ యూనిట్, సైబర్ క్రైమ్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వర్షం వస్తే నరకమే! రోడ్లపై బురదమయం, లోతట్టు ప్రాంతాలు జలమయం

### - పట్టించుకోని మున్సిపల్ అధికారులు



**ఐజ సూర్య న్యూస్ :** మున్సిపాలిటీ కేంద్రంలో ప్రజల సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో వర్షాకాలం స్పష్టం చేస్తోంది. వర్షం పడిన ప్రతిసారి ఐజ పట్టణంలోని రహదారులు, లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమై బురదతో నిండిపోతున్నాయి. ఈ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా, మున్సిపాలిటీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోవడం వల్ల ప్రధాన కూడళ్లు అయిన ఐజ ఎస్బిఐ బ్యాంకు ముందర మరియు పలు కాలనీల వీధులు బురదతో చిత్తడిగా మారుతున్నాయి. వాహనదారులు, పాదచారులు బురదలో నడవలేక, జారిపడి గాయాలపాలవుతున్నారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, దినసరి కూలీలు తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో బురద, మురుగు నీరు కలిసి పోవడంతో అసలు రోడ్డు ఎక్కడుందో తెలియని పరిస్థితి నెలకొంది. వర్షపు నీరు, మురుగు నీరు రోజుల తరబడి నిలిచిపోవడం వల్ల దోమలు, ఇతర కీటకాల బెడద పెరిగిపోయింది. ఈ నిల్వ నీరు దుర్గంధాన్ని వెదజల్లుతూ పరిసర ప్రాంతాల ప్రజలను అనారోగ్యం పాలు చేస్తోంది. ముఖ్యంగా డెంగ్యూ, మలేరియా, ఇతర విష జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజల ఆరోగ్యం పట్ల మున్సిపాలిటీకి ఏమాత్రం బాధ్యత లేదా అని ప్రశ్నిస్తున్నారు. పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్న డ్రైనేజీలు పూడికతో నిండిపోవడం, లోతట్టు ప్రాంతాల్లో నీరు బయటకు పోయే మార్గాలు లేకపోవడం వంటి కారణాల వల్లనే ఈ సమస్య తలెత్తుతున్నట్లు స్పష్టమవుతోంది. రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులకు మున్సిపాలిటీకి వచ్చే నిధులు ఏమవుతున్నాయని, సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టకపోవడం వెనుక కారణం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షం వస్తే ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి. మురుగు, బురద నీటిలోనే బతకాల్సి వస్తోంది. అధికారులు కనీసం వచ్చి సమస్యను పరిశీలించడం కూడా లేదు అని స్థానిక నివాసితులు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అధికారులు ఇకనైనా నిద్ర నుంచి మేల్కొని, పట్టణంలోని రోడ్లు, డ్రైనేజీల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## పంటలకు వాతావరణ ఆధారిత బీమా సౌకర్యం కల్పించాలి



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** కరువు, అతివృష్టి, అనావృష్టి కారణంగా పంటలు నష్టపోతున్న రైతులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని సామాజిక కార్యకర్త హెచ్. నర్సింహా విజ్ఞప్తి చేశారు. బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాల కారణంగా మండలంలోని బిజ్వార్ పరిసర ప్రాంతాల్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తాయప్ప, రమేష్ పొలాలను పరిశీలించిన నర్సింహా మాట్లాడుతూ వర్షం కారణంగా వరి పంట పూర్తిగా నేలమీద పడిపోయిందని, పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో వడ్లు మొలకెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన పంట కళ్ళ ముందే పాడవుతుంటే రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. రైతులను ఇలాంటి పరిస్థితులనుంచి కాపాడే బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, కొంత ఊరటగా ఉన్న వరి పంట కూడా ఇప్పుడు వర్షాల కారణంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం పంట నష్టపరిహారం చెల్లించడమే కాకుండా, పత్తి, వరి, మొక్కజొన్న, కంది, వేరుశనగ వంటి పంటలకు వాతావరణ ఆధారిత బీమా సౌకర్యం తక్షణం అమలు చేయాలని నర్సింహా డిమాండ్ చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత



**కృష్ణ సూర్య న్యూస్:** మండలంలోని మురహరి దొడ్డి గ్రామానికి చెందిన ముదు మాల్ మహదేవ్ కు కాంగ్రెస్ నాయకుల రాకేష్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను అందజేశారు. మహదేవ్ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ నగరంలోని కార్పొరేట్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ,వైద్య ఖర్చుల కు సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకొనగా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 26 వేలు మంజూరు అయ్యాయని ,ఈ మేరకు బాధితులకు చెక్కు అందజేసినట్లు రాకేష్ తెలిపారు. వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధి పథకం పేదల ప్రజలకు వరం లాంటిదన్నారు. ప్రతాప్,దేవప్ప, గోపాల్, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం : ఊట్కూర్ ఎస్సై రమేష్



**ఊట్కూర్ సూర్య న్యూస్ :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పోలీస్ అమరవీరుల సంస్మరణలో (పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా ఊట్కూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం విద్యార్థి%-%విద్యార్థినుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఊట్కూర్ ఎస్సై వి. రమేష్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులు దేశ శాంతి భద్రతల కోసం చేసిన త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. పోలీసులు ప్రజల రక్షణ, నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషిస్తారని వివరించారు. విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన కల్పిస్తూ, వైర్లెస్ కమ్యూనికేషన్ విధానం, లాకప్ వ్యవస్థ, ఎఫ్ఐఆర్ నమోదు విధానం, సీసీ కెమెరాల పని విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పాత్ర, అలాగే ఫింగర్‌ప్రింట్ గుర్తింపు పద్ధతులు వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా భరోసా సెంటర్, షీ టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం, మరియు సంఘవిద్రోహ శక్తుల చేతిలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సేవలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని, పోలీస్ స్టేషన్ యొక్క పని విధానం, ప్రజలకు అది కలిగించే ప్రయోజనాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఎస్సై రమేష్ తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వెల్దండ. సూర్య న్యూస్.** మండల పరిధిలోని. ఎంజీ కాలనీ తండాకు చెందిన. రాత్లావత్ రామచందర్ నాయక్. అనారోగ్యంతో మృతి చెందాడు గురువారం విషయం తెలుసుకున్న. మార్కెట్ కమిటీ చైర్మన్. మనీలా సంజీవ్ యాదవ్. మృతుని కుటుంబాని. పరామర్శించి ఓదార్చారు అనంతరం. 5000 రూపాయల ఆర్థిక సహా యాన్ని అందజేశారు. ఆయన వెంట. కుడురామ్. నర్సింగ్ నాయక్. రఘు నాయక్. భీమ్ సింగ్ నాయక్. తదితరులు ఉన్నారు

## కోస్గి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్



**కోస్గి సూర్య న్యూస్:** నారాయణపేట జిల్లా ఎస్పీ వినీత్ గురువారం రోజు కోస్గి పోలీస్ స్టేషన ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా కోస్గికి వచ్చిన ఆయన పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డులను, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని రిసెప్షన్ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుకు రిసిప్ట్ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచరాదని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఇన్వెస్టిగేషన్ చేసి బాధితుల సమస్య పరిష్కరించాలని తెలిపారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను ఎస్పీ స్టేషన్ సీఐ సైదులు, ఎస్సై బాలరాజులను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయనే విషయాన్ని తెలుసుకుని, లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా క్లోజ్ చేయాలని పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు నిర్వహిస్తున్న విధులు, ఎవరెవరు ఏం డ్యూటీలు చేస్తున్నారు, ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ఎవరికైనా ఏమైనా సమస్య ఉంటే తెలపాలని సూచించారు. అలాగే స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో బ్లూకోల్ట్స్ సిబ్బంది ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలని, పోలీసుల పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే విధులు, డయల్ 100 కాల్స్ వస్తే ఎంత సమయంలో చేరుకుంటారు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా రౌడీ షీటర్ల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని అన్నారు. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్లు సమీక్షలకే పరిమితమ !

**- లబ్ధిదారుల కలలు గాలిలో కలిసిపోతున్నాయి - ఇంకా కొన్ని గ్రామాల్లో ప్రారంభం కానీ నిర్మాణ పనులు.**

**- ప్రభుత్వం చెబుతున్న పనులు ఎందుకు మొదలవడం లేదని ప్రజల్లో అసహనం.**



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:**మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు రాజకీయ హామీలుగా మారి, ఆచరణలో మాత్రం నిలిచిపోతున్నాయి. ప్రభుత్వాధికారులు, ప్రజా ప్రతినిధులు తరచూ సమీక్షలు పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నా భూముల ఎంపిక, నిధుల విడుదల, నిర్మాణ సామగ్రి సరఫరా వంటి సమస్యలు ఇంకా పరిష్కారమవడం లేదు.గ్రామాల్లో మంజూరైన ఇళ్లు ఇప్పటికీ నేలమట్టంగానే ఉన్నాయి. ఇంకా కొన్ని గ్రామాలలో నిర్మాణానికి నాంది పలకలేని పరిస్థితి నెలకొంది. ఇల్లు మంజూరై ఏడాది దాటినా ఒక్క ఇటుక వేయలేదు అంటూ లబ్ధిదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వస్తారు, సమీక్షలు చేస్తారు, ఫోటోలు తీసి వెళ్తారు. కానీ పనులు మాత్రం మొదలవ్వడం లేదు. ఇల్లు ఎప్పుడవుతుందో తెలియదు అని వేదన వ్యక్తం చేశారు.మరోవైపు గ్రామాల్లో స్థానిక ప్రజలు కూడా ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారు.ప్రతీ సమావేశంలో మాటలు మాత్రమే వినిపిస్తున్నాయి. పనులు మాత్రం కనిపించడం లేదు. సొంత ఇంటి కల ఒక కలగానే మిగిలిపోతోంది. ప్రజల కలల గృహ నిర్మాణ పథకం ఇందిరమ్మ ఇండ్లు కేవలం సమీక్షలకే పరిమితమైపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాగ్దానాలకంటే చర్యలు తీసుకోవాలని, నిధులు విడుదల చేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని లబ్ధిదారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఊట్కూర్ పిహెచ్సిలో హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సమావేశం



**ఊట్కూర్ సూర్యా న్యూస్ :** ఊట్కూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పి హెచ్ సి) గురువారం అడ్వకేసీ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ డిఆర్పి శ్రీకాంత్ రెడ్డి, ఊట్కూర్ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రమావత్ సంతోషి పాల్గొని ప్రసంగించారు. డాక్టర్ రమావత్ సంతోషి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, మరియు ఎస్‌టిఐ (సెక్సువల్లి ట్రాన్స్‌మిటెడ్ ఇన్‌ఫెక్షన్స్) పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. 18 నుండి 60 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా, హెచ్ఐవి తో పాటు ఎస్‌టిఐ పరీక్షలను కూడా ఎక్కువగా చేయాలని సూచించారు. పి ఎల్ హెచ్ ఐ వి యాక్ట్ గురించి వివరించి, వారిపై ఎలాంటి వివక్షత చూపరాదని తెలిపారు. పి హెచ్ సి ఎల్ టి (ల్యాబ్ టెక్నీషియన్) తో కలిసి ఎస్‌టిఐ, హెచ్ఐవి క్వాలిటీ టెస్టింగ్ చేయాలని కోరారు. వై ఆర్ జి కేర్ గ్రామాల బయట ఉన్న పి ఎల్ హెచ్ ఐ వి ల ఎల్ ఎఫ్ యు డేటా సేకరించి, వారికి ఫాలో అప్ చేయాలని సి ఎల్ డబ్ల్యూ లకు సూచించారు. గ్రామాలలోని లారీ డ్రైవర్లు, ట్రక్కర్లు, మరియు వలస కార్మికులు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఏఎన్సీ మహిళల్లో ఎవరైనా పాజిటివ్‌గా తేలితే, వెంటనే సమాచారం అందిస్తే పి పి టి సి టి సదుపాయం ద్వారా పుట్టబోయే శిశువు హెచ్ఐవి రహితంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోషి, ఏఎన్ఎంలు గోవిందమ్మ, కవిత, వై ఆర్ జి కేర్ డిఆర్పి శ్రీకాంత్ రెడ్డి, జోనల్ సూపర్‌వైజర్ కృష్ణ, సి ఎల్ డబ్ల్యూ లు అశోక్, నర్సింహా, ఆశా వర్కర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన రిటైర్డ్ జిహెచ్ఎం సుందరయ్య శర్మ, బీఆర్ఎస్ నాయకులు వీర బసంత్



**మరికల్ సూర్య న్యూస్:** మరికల్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మరికల్ పట్టణానికి చెందిన రిటైర్డ్ జిహెచ్ఎం వేముల సుందరయ్య శర్మ, టిఆర్ఎస్ నాయకులు శెట్టి వీర బసంత్ తమ సొంత డబ్బులతో పాఠశాలలో చదువుతున్న 400 మంది విద్యార్థుల కోసం ఉచితంగా బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు శెట్టి వీర బసంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు నిరుపేద కుటుంబానికి చెందిన వారు మాత్రమే విద్యను అభ్యసిస్తారని అందుకుగాను విద్యార్థులకు బూట్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బెలగంది వీరన్న, హన్మిరెడ్డి, కానుగంటి నారాయణ, చంద్రశేఖర్, రవి గౌడ్, వెంకటేష్ గౌడ్, సురేష్, శేఖర్, లంబడి తిరుపతయ్య, యువక మండలి అధ్యక్షులు నెల్లికొండి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే నగర అభివృద్ధి సాధ్యం

## - బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ ధీమా

## - జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందని వెల్లడి



**బాలానగర్ సూర్య :** బీఆర్ఎస్ పార్టీతోనే హైదరాబాద్ నగర సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ప్రచారం చేసే అవాస్తవాలను నగరవాసులు ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో భాగంగా మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీతోనే నగర అభివృద్ధి సాధ్యమని కారు గుర్తుకి ఓటు వేసి మాగంటి సున్నితని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అవాస్తవాలను ప్రచారం చేస్తూ మరోసారి ఉప ఎన్నికలల్లో లబ్ధి పొందాలని చూస్తుందని మండిపడ్డారు. నగరవాసులు చదువుకున్న వారు అని, విజ్ఞతతో తమ ఓటును వినియోగించుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తారని రమేష్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఉప్పునుంతలలో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చ్ 31 వరకు నిర్వహించిన పనులకు గాను 14వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో 11 రోజులపాటు ఆడిట్ బృందాలు గ్రామాల వారీగా తనిఖీలు జరిపాయి. ఈ సందర్భంగా మొత్తం రూ.5 కోట్లు 11 లక్షలు 93 వేల 259 రూపాయల ఉపాధి హామీ నిధులు, అలాగే పీఆర్ నిధులకు చెందిన రూ.1 కోటి 1 లక్ష 46 వేల 666 రూపాయల వ్యయాలపై సామాజిక ఆడిట్ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. గ్రామ సభల్లో ప్రతి పంచాయతీ వారీగా ఆడిట్ వివరాలను ప్రజల ముందు చదివి వినిపించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగిన ప్రజా వేదిక సమావేశానికి ఎంపీడీవో మోహన్‌లాల్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీఓ రాజేశ్వరి, సీనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి కృష్ణారావు, జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి అరవింద్ రెడ్డి, అమ్ముడ్స్ పర్సన్ జంగయ్య, సోషల్ ఆడిట్ జిల్లా విజిలెన్స్ అధికారి నసీరుద్దీన్, అసిస్టెంట్ అధికారి రాజు పాల్గొన్నారు. సోషల్ ఆడిట్ బృందాలు గ్రామాల్లో జరిగిన అవినీతి, అక్రమాలను వెల్లడించగా, ప్రజలు మండిపడి "అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రతి ఏటా ఇదే పరిస్థితి కొనసాగుతోంది" అని విమర్శించారు. రాత్రివేళల వరకు ప్రజా వేదిక కొనసాగడంతో తుది నివేదిక వివరాలు అందుబాటులోకి రాలేదు. ఈ కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసులు, ఎస్టీ అజయ్, ఎస్‌ఆర్పీ నాగరాజు, ఏపీఓ పర్వతాలు, ఈసీ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, డిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ధన్యవాదములు తెలిపిన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి



**మరికల్ సూర్య న్యూస్:** ఇద్దరికీ మించిన సంతానం నిబంధనల తొలగింపు నిర్ణయం పై కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి తెలంగాణ కేబినెట్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరికి మించి సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల పోటీలకు అన ర్హులుగా ఉన్న నిబంధనలు తొలగింపు నిర్ణయాన్ని కాంగ్రెస్ తెలంగాణ కేబినెట్ మంత్రులు పంచాయతీరాజ్ చట్టం 2018 లోని సెక్షన్ 21 (3) తొలగింపునకు ఆమోదం తెలిపింది అని తెలిపారు.

# విద్యార్థులు విద్యతో పాటు పోలీస్, ప్రభుత్వం అందిస్తున్న సేవలను తెలుసుకోవాలి

## : జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు ఐపీఎస్



**గద్వాల సూర్యన్యూస్:** విద్యార్థులు విద్యతో పాటు పోలీస్, ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకుఅందిస్తున్నా సేవలను తెలుసుకొని వినియోగించుకో వాలని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు విద్యార్థులకు సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన షి టీమ్, సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాల నివారణ యూనిట్, భరోసా, ఆయుధ ప్రదర్శన, డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోసల్ టీమ్, ట్రాపిక్ స్టాల్స్ సందర్శనకు వచ్చిన ఎంఏఎల్‌డి డిగ్రీ కళాశాల విద్యార్థులతో సందర్శన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయంలోని గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలని అన్నారు. గతంలో సైబర్ నేరాలు, మహిళల పై ఈవ్ టీజింగ్ జరిగేవి కాదని కాలానుగుణంగా నేర ప్రవృత్తి మారుతుందని ప్రజలు కూడా వాటి పై అవహగన పెంచుకొని జాగ్రత్త ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు, విద్యార్థినిలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారి కోసం ప్రభుత్వం, పోలీస్ శాఖ అందిస్తున్న షి టీమ్, భరోసా, సఖి సెంటర్ సేవలను తెలుసుకొని, అత్యవసర సమయాల్లో డయల్ 100, టీంనం 8712670312కు కాల్‌చేసి పోలీస్ సేవలను వినియోగించుకో వాలని అన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని ఫంక్షన్నింగ్ ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసిన మూడు రోజుల పాటు విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మీకుటుంబాలలో/గ్రామాలలో డ్రగ్స్ కు సంబంధించిన సమాచారాన్ని, చట్ట వ్యతిరేకంగా జరిగే కార్యకలాపాల సమాచారాన్ని విద్యార్థులు తప్పకుండా పోలీస్ వారికి తెలియజేయాలని కోరారు. సైబర్‌నేరాలు కొత్త కొత్త పోకడలతో జరుగుతున్నాయని మీ కుటుంబాలలో ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే 1930 హెల్ప్ నెంబర్‌కు 24 గంటలలో సమచారం అదించాలని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి తరాల పౌరులు కావున నిత్యం సమాజంలో జరుగుతున్న పరిణామాలను తెలుసుకోవాలని అందుకు న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలని, అలాగే ప్రభుత్వ యంత్రాంగం, అధికారుల విధులు ఏంటి, ఎస్పి, కలెక్టరు, మంత్రులు, ముఖ్యమంత్రి అంటే ఏమిటి, వాళ్ల అధికారాలు ఏమిటి అనే అంశాలు తెలుసుకోవాలని ఎస్పి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీ కె శంకర్, గద్వాల్ సిఐ శ్రీను, ఎంఏఎల్ డి కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ గారు మూసిన బడిని తెరవండి

## - విద్యార్థులు బడిలో చదువుకుంటారు ఈ బడిని తెరవండి - విద్యార్థుల తల్లిదండ్రులు



**మహమ్మదాబాద్ సూర్య న్యూస్:** పేద విద్యార్థులు చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం బడులను ప్రారంభిస్తే ఉన్న బడిని ముఇంచిన ఎంఈఓ రాజు నాయక్,ఈబడిని పునర్ ప్రారంభించండి అంటూ అధికారులను వేడుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు వివరాల్లోకి వెళితే.. మహమ్మదాబాద్ మండల పరిధిలోని ఏలికి చెరువు తండాలో గల ప్రాథమిక పాఠశాలని మూసి తాళాలు వేయించిన ఎంఈఓ, విద్యార్థులను వేరోక పాఠశాలకు వెళ్లాలని పురమాయించారు, అక్కడ ఉన్న ఉపాధ్యాయుడిని మంగంపేట్ తాండ పాఠశాలకు వెళ్లవలసిందిగా ఆజ్ఞలుజారీచేశాడు, అనివివిధ ఉపాధ్యాయ సంఘాలు గుసగుసలాడుతున్నాయి మంగంపేటతండా పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుడు కురుమయ్యను అన్నారెడ్డిపల్లి తండాకు వెళ్ళవలసిందిగా ఆజ్ఞలు జారీ చేశాడని పేపర్లో వార్తలు వచ్చాయి, ఈ పాఠశాలకు ఉపాధ్యాయులు రావడంలేదని మా విద్యార్థులు చదువుకోవడానికి కిలోమీటర్ల దూరం వెళ్తున్నారు కలెక్టర్ గారు మా పాఠశాలని రీఓపెన్ చేయించండి మా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పండి అని అధికారులను వేడుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు, పేదరికంలో అల్లాడిపోతూ ముందే అంతంత చదువులు అంటే ఉన్న పాఠశాలను మూసి అడవిలో ఇంకో పాఠశాలకు వెళ్ళండి అని ఎంఈఓ చెప్పడం ఎంతవరకు సమంజసం, ఇక్కడ ఉన్న ఉపాధ్యాయుడిని అక్కడ అక్కడ ఉన్న ఉపాధ్యాయుని ఇక్కడ డిప్యూటేషన్ పై పంపుతూ ఉపాధ్యాయులని ఇబ్బంది పెడుతున్నాడని ఉపాధ్యాయులు ఎంఈఓ పై మండిపడుతున్నారు,ఈ పాఠశాలను మూయడం వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమవుతారు,ఈ బడి శాశ్వతంగా మూస్తారో లేక తెరుస్తారో అంటున్న గ్రామస్తులు వెయిట్ చేసి చూడాల్సిందే.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యం

## - మహబూబ్ నగర్‌టౌన్ పిఆర్‌టీయుటిఎస్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖయ్యూమ్



**మహబూబ్ నగర్ సూర్య న్యూస్:** సుదీర్ఘ కాలనుండి పెండింగ్ లో సర్వీస్ రూల్స్, సీపీఎస్ రద్దు తదితర సమస్యల పరిష్కారం గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నాయకత్వంలోని పీఆర్టీయూ తెలంగాణ తోనే సాధ్యమని మహబూబ్ నగర్ నగర పీఆర్టీయూ తెలంగాణ అధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూమ్ అన్నారు. గురువారం మహబూబ్ నగర్ మోతినగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పై ఆర్ టీ యు తెలంగాణ సభ్యత్వ నమోదు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు హాజరై మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు శామ్ మాట్లాడుతూ ,విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన 2009 ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులను టెట్ అర్హత నుండి మినహాయించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అదేవిధంగా జిల్లాలో చేపట్టిన ఉపాధ్యాయ సర్దుబాటులో జరిగిన పొరపాట్లను డీఈఓ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. పీఆర్టీయూ తెలంగాణ సభ్యత్వ నమోదుకు ప్రభుత్వ మరియు పంచాయితీరాజ్ అనే తేడా లేకుండా ఉపాధ్యాయుల నుండి అపూర్వ స్పందన లభించిందన్నారు. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం జరిగిన బదిలీలు, పదోన్నతులు పీఆర్టీయూ తెలంగాణ తోనే సాధ్యం అయ్యాయని ఉపాధ్యాయలోకానికి తెలుసని అందరూ ముక్తకంఠంతో తెలిపారు. సర్వీస్ నిబంధనలు కూడా సాధించి ఉపాధ్యాయ పదోన్నతులలో ఉన్న సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా మొయినుద్దీన్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అర్జునుడు, సంతోష్ రెడ్డి, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మౌఖిక నోటీసులతో సరిపెడుతున్న అర్బన్ ఏంఈఓ

**- గుర్తింపు లేని పాఠశాలలపై చర్యలు తప్పవు - డిఈఓ**



**మహబూబ్‌నగర్ సూర్యన్యూస్ :** 2025 – 26 విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా పట్టణ కేంద్రంలోని ఐదు పాఠశాలలు ప్రభుత్వ అనుమతులు లేకుండా కనీసం విద్యాశాఖ పర్మిషన్ లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదు అందడంతో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ను సూర్య విలేకరి వివరణ కోరగా డి ఈ ఓ స్పందిస్తూ అనుమతులు లేని మరియు ప్రభుత్వ గుర్తింపు పొందని ప్రైవేట్ పాఠశాలపై తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు.పాఠశాలలకు నోటీసులు కూడా ఇచ్చి పాఠశాలపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని గురువారం ఓ ప్రకటనలో అన్నారు. అర్బన్ ఎంఈఓ లక్ష్మణ్‌సింగ్‌తో మాట్లాడి పూర్తి వివరాలను తీసుకొంటామని తెలిపారు. ఎంఈఓ మాత్రం నామమాత్రంగా మౌఖికంగా నోటీసులు ఇచ్చామని, అనడంలో పలుఅనుమానాలకు ఆజ్యం పోస్తున్నట్లుంది. ఈరోజునుండి నిర్వహించే ఒకటవ సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షలు డిసిఇబికి ఫీజు చెల్లించిన పాఠశాలలు మాత్రమే పరీక్షలు నిర్వహించడానికి అన్ని అర్హతలు ఉంటాయి .ప్రభుత్వ అనుమతులు ఉన్న పాఠశాలలు డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు డీఈవో మహబూబ్నగర్ పేరిట డీడీలు చెల్లించి ప్రశ్నాపత్రాలు పొందుతారు .కానీ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆరు నుండి పదవ తరగతి వరకు తరగతులు నిర్వహించే పాఠశాలలో డీసీఈ బి ద్వారా జారీ అయ్యే ప్రశ్న పత్రాలు లేకుండా ఒకటవ సమ్మేటివ్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తారో ప్రశ్నార్థకంగా మారింది.ఇప్పటికే పలు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు,ఎం ఈ ఓ మరియు డి ఈ ఓ దృష్టికి తీసుకెళ్లిన చర్య తీసుకోవడానికి ఎందుకు జాప్యం జరుగుతుందో విద్యాశాఖ అధికారులు పునరాలోచించాలి.

# కమీషన్ ఇస్తేనే క్రాప్ లోన్లు

**- రైతులను ఇబ్బందులు గురించేస్తున్న గట్టు ఎస్.బి.ఐ బ్యాంక్ అధికారుల నిర్వాకం**

**- పైరవి కార్లు తెచ్చిన ఫైల్స్ మాత్రమే క్రాప్ లోన్లు మంజూరు**

**- భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్**



**గద్వాల సూర్యన్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ అధికారులు రైతులు దరఖాస్తు పెట్టుకున్న క్రాప్ లోన్స్ సకాలంలో ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్న బ్యాంకు అధికారుల మీద జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంచార్జి మాచర్ల ప్రకాష్ అన్నారు. ఇట్టి సమస్యను గట్టు మండలంలోని గ్రామాల రైతులు తమ దృష్టికి తెచ్చారని అన్నారు, పేదలకు బ్యాంకుల రుణాలు మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ పబ్బం గడుపుతున్నారని కమిషన్లు ఇచ్చే వారికే లోన్లు మంజూరు చేస్తున్నారని అన్నారు, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక, ప్రశ్నించే వాళ్ళు లేక బ్యాంక్ అధికారులు జిల్లాలో అనేక రకాలుగా కస్టమర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు, కమిషన్లు ఇచ్చే పైరవి కారులు తెచ్చిన ఫైల్స్ మాత్రమే వెంటనే మంజూరు చేస్తారని లంచం ఇచ్చే వారికి వెంటనే పని బ్యాంకులలో జరుగుతుందని అన్నారు, అనేక రకాలుగా బ్యాంక్ అధికారులు జిల్లాలో ఆయా బ్యాంకులలో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు. బ్యాంకు అధికారుల నిర్లక్షాన్ని భీమ్ ఆర్మీ సహించదని చట్టపరమైన చర్యలకు పోరాటానికి సిద్ధపడుతుందని అన్నారు. వెంటనే బ్యాంకులలో పారదర్శకమైన సేవలు అందించాలని అలా లేని పక్షంలో ధర్నాలు చేసి చట్టపరమైన చర్యలకు పోరాడుతామని హెచ్చరించారు. బ్యాంకు రుణాలను ఎగగొట్టే కార్పొరేట్లకి బ్యాంకు అధికారులు కొమ్ము కాస్తారని అన్నారు. వారి రుణాలు రికవరీ చేయకుండగా మాఫీ చేస్తారని సామాన్య పేద ప్రజల రక్తం తాగుతారని అన్నారు.

# న్యాయ వాదుల రక్షణ కోసం పోరాడుతా

**- న్యాయవాదుల సంక్షేమానికి 100 కోట్లు అవసరం**

**- తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి**






**పాలమూరు సూర్యన్యూస్:** న్యాయవాదులపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోతుండటం బాధాకరమని,సమాజానికి తీవ్ర నష్టదాయకమని, న్యాయవాదులపై దాడుల నివారణకు,న్యాయవాదుల రక్షణకు పోరాటం చేస్తానని న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ.అనంతరెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ బారాసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ భవనంలో న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన సందర్భంగా అనంతరెడ్డిని న్యాయవాద సంఘం, సొసైటీ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలుపుతూ పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల అభిమానంతో ఐదు దఫాలుగా బారాసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశానని, ప్రస్తుతం రాష్ట్ర అధ్యక్షులుగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదుల సమస్యలపై గత పాలకులు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. తనకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులను చైతన్యం చేస్తానని, న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పనిచేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం 100 కోట్లు అవసరమని, హెల్త్ కార్డులు, ఇండ్లు,ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇన్సూరెన్స్ సదుపాయం తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బార్ అసోసియేషన్, సొసైటీ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకువచ్చిన న్యాయవాదుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భనగా సన్మానించిన న్యాయవాదుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదుల కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఆనంద్ రావు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, మాజీ అధ్యక్షుడు చంద్రమౌళి, న్యాయవాదుల సంఘం సంయుక్త కార్యదర్శి నాగోజి, జాకీర్ హుస్సేన్, మురళీకృష్ణ, పటోళ్ల జగదీశ్వర్ రెడ్డి, అశోక్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన వసతులు కల్పించాలి

**- అందుకు ప్రభుత్వ నిధులను వృధా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలి**

**- కళాశాలల ప్రిన్సిపాల్‌ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**



**వనపర్తి ప్రతినిధి సూర్య న్యూస్ :**ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్‌తో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన, ఇతర మరమ్మత్తుల కోసం ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకొని పనులను వేగంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ఏడాది చివరి కల్లా అన్ని జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన రిపేర్ పనులు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ రావడానికి ముందే పనులను ప్రారంభించుకోవాలని సూచించారు. అదేవిధంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు మనో ధైర్యాన్ని నింపడం కూడా మన బాధ్యత అని, అప్పుడప్పుడు విద్యార్థులతో ఇంటరాక్షన్ అయ్యి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలని గుర్తు చేశారు. చిన్న చిన్న విషయాలకు విద్యార్థులకు కృంగిపోకుండా వారిలో కమ్యూనికేషన్ స్కిల్స్, కాన్ఫిడెన్స్ పెంపొందించాలన్నారు. కేవలం పాఠాలే కాకుండా మానసిక ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం కూడా కీలకమని గుర్తు చేశారు. అపార్ ఐడి జనరేషన్ విషయంలో కూడా వేగం పెంచాలని కలెక్టర్ ప్రిన్సిపల్స్ కి ఆదేశించారు. డ్రాప్ అవుట్స్ విషయంలో కూడా ఫాలోఅప్ చేసి విద్యార్థులు కళాశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇక జిల్లాలో ఇంటర్ బోర్డు పరీక్షల్లో ఈ ఏడాది మంచి ఫలితాలు సాధించే విధంగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఐఈఓ అంజయ్య, డీఈఓ అబ్దుల్ ఘని, డి ఎం హెచ్ ఓ శ్రీనివాసులు, ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఇక చర్చిలోనే వివాహ ధ్రువీకరణ పత్రాలు!

**- పాస్టర్‌కు అధికార పత్రాన్ని అందజేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్ వధూవరులకు తక్షణమే సర్టిఫికెట్లు అందజేసేందుకు వీలు**



**ఐజ సూర్య న్యూస్ :** జిల్లాలో క్రైస్తవ మత సంప్రదాయం ప్రకారం వివాహాలు జరిపించే పాస్టర్‌లకు ప్రభుత్వపరంగా కీలక అధికారం లభించింది. ఇకపై పెళ్లి జరిగిన వెంటనే వివాహ ధ్రువీకరణ పత్రాన్ని మంజూరు చేసే అధికారాన్ని ఒక పాస్టర్‌కు అప్పగిస్తూ, సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ తమ చేతుల మీదుగా అందించారు. పాస్టర్ రెవరెండ్ పి సతీష్ కుమార్ కలెక్టరేట్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అధికార పత్రం అందజేయబడింది. ఈ పత్రం ద్వారా, పాస్టర్ చర్చిలో వధూవరులకు వివాహం జరిపించిన వెంటనే, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చట్టబద్ధమైన వివాహ ధ్రువీకరణ పత్రాన్ని జారీ చేయడానికి అధికారికంగా అర్హులు అవుతారు. సాధారణంగా వివిధ మత సంప్రదాయాల ప్రకారం జరిగే వివాహాలకు చట్టబద్ధత కల్పించడంలో ఈ చర్య ఎంతో కీలకం. వివాహ ధ్రువీకరణ పత్రాల కోసం నూతన వధూవరులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పెళ్లి జరిగిన చోటే వెంటనే సర్టిఫికెట్ పొందేందుకు ఈ విధానం దోహదపడుతుంది. దీని వల్ల వివాహ నమోదు ప్రక్రియ సులభతరం అవుతుంది, సమయం ఆదా అవుతుంది అని అన్నారు. వివాహ పత్రాన్ని అందుకున్న పాస్టర్ పి సతీష్ కుమార్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాపై ఉంచిన నమ్మకానికి ధన్యవాదాలు. ఇకపై వివాహం జరిగిన వెంటనే చట్టబద్ధమైన ధ్రువీకరణ పత్రం ఇవ్వడం ద్వారా నూతన జంటలకు మేం మరింత సేవ చేయగలం. ఈ నిర్ణయం క్రైస్తవ సమాజానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో తనగల ఆర్డీఎస్ ఎక్స్ చైర్మన్ జి.సీతారాం రెడ్డి మరియు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కుమార్ మరియు తనగల గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్యన్యూస్:** నవంబర్ నెలాఖరు నాటికి చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపుదారి వద్దగల వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న చేనేత ఎక్స్ లెన్స్ సెంటర్ నిర్మాణ పనులను గురువారం ఆమె స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పరిశీలించారు. డోర్స్, లైటింగ్, టాయిలెట్ బ్లాక్, సెంటర్ చుట్టూ ప్రహరీ పనులను చూసి మిగిలిన పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. సెంటర్ నమూనా మ్యాప్ ను చూశారు. నవంబర్ నెల చివరి వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. టెస్కో ఓఎస్డీ హైదరాబాద్ రతన్ కుమార్, మహబూబ్‌నగర్ చేనేత జౌళిశాఖ ఏడితో సెంటర్ పురోగతి పైచర్చించారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెలాఖరునాటికి భవననిర్మాణ పనులు పూర్తి కావాలని ఆమె తేల్చి చెప్పారు. కార్యక్రమంలో టిజిఎంఎస్ఐడిసి ఈఈ రవీందర్, ఏఈ సాయి మురారి, నారాయణపేట చేనేత జౌళి శాఖ ఏడి బాబు, ఆర్కిటెక్చర్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## మధ్యాహ్నను భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి : రవీంద్రబాబు



**ధరూర్ సూర్యన్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని, మెనూ ప్రకారం రుచికరంగా భోజనాన్ని తయారు చేయాలని వంట వారికి ఆదేశించడం జరిగింది. అదేవిధంగా కుర్వవీధిలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ పాఠశాల అద్దె భవనంలో నిర్వహిస్తున్నందున విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని ఉపాధ్యాయులు తమ ఆవేదన తెలియజేశారు. ఈ విషయాన్ని పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని ఉపాధ్యాయులకు చెప్పడం జరిగింది. అదేవిధంగా పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించడం జరిగింది. రేపటి నుంచి జరిగే ఎస్ఏ 1 పరీక్షలకు విద్యార్థులందరూ హాజరయ్యేటట్లు చూడాలని, 100% విద్యార్థులందరూ పరీక్షలు రాసేటట్లు చూడాలని ప్రధాన ఉపాధ్యాయులకు తెలియ పరచడమైనది.

## సకాలంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి



**గోపాలపేట సూర్య :** సకాలంలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మండల రైతులను ఆదుకోవాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్ కోరారు ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే దశలో కొనుగోలు లేకపోతే రైతులు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు నష్టపోతారని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని సౌకర్యాలు ఏర్పాటు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు గత ఏడాది లారీలు లేక గన్ని బ్యాగుల కొరత సరైన సమయానికి ట్రాన్స్పోర్ట్ జరగక రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు అని ఈ ఖరీఫ్ సీజన్ లోనైనా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు

## జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి

### - జిల్లా జాయింట్ కలెక్టర్ కిమ్య నాయక్



**వనపర్తి ప్రతినిధి సూర్యన్యూస్:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని అదనపుకలెక్టర్ రెవెన్యూఖీమ్య నాయక్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ ఖిల్లా ఘన్పూర్ మండల రైతు వేదికలో వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు మండల స్థాయిలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖరీఫ్ 2025-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సన్న, దొడ్డు రకం వరి ధాన్యాన్ని గుర్తించడంలో తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. వర్షాలు వస్తే ఇబ్బందులు లేకుండా టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే నిర్దేశించిన మిల్లులకు తరలించాలని చెప్పారు. గన్నీ బ్యాగులు సరిపడునన్ని అందుబాటులో ఉంచాలని సూచించారు. సమావేశంలో జిల్లా సివిల్ సప్లై డి ఎం జగన్, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై ఊరేగిన శ్రీ కురుమూర్తి రాయుడు





**చిన్నచింతకుంట సూర్యన్యూస్:** మండలపరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం ఆవాహిత దేవత పూజలు హెూ మాది కార్యక్రమాలు నిర్వహించారు రాత్రి భూదేవి సమేతు డైన శ్రీ కురుమూర్తి స్వామి వారిని హంస వాహనంపై ఊరేగించారు ఈ సందర్భంగా నిరాజనంతో భక్తుల గోవింద నామస్మరణంతో కురుమూర్తి కొండలు మారు మ్రోగాయి ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి పాలక మండలి సభ్యులు కమలాకర్ భాస్కరాచారి భక్తులు వెంకటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అర్చకులు భక్తులు పాల్గొన్నారు





## తాడూరు ఉపకేంద్రంలో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరం



**ఉప్పునుంతల, సూర్య న్యూస్:** ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాడూరు ఉపకేంద్రంలో ప్రధానమంత్రి %ఐదీ% ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, "క్షయ వ్యాధి చికిత్స తీసుకుంటున్న వారు, గత ఐదు సంవత్సరాల్లో చికిత్స పొందిన వారు, అలాగే క్షయ లక్షణాలు ఉన్నవారు ఈ శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకోవాలి" అని తెలిపారు. శిబిరంలో మొత్తం 100 మందికి ఎక్స్రే పరీక్షలు నిర్వహించగా, ఎక్స్రేలో పాజిటివ్ వచ్చినవారికి వెంటనే %ంజూబ్బఎ% పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ అయ్యిన వెంటనే చికిత్స ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ స్వప్న, ఎంపీహెచ్వో మధు నాయక్, %ఐదీ% సూపర్వైజర్ ఆరిఫ్, %మీనూం%, హెల్త్ అసిస్టెంట్లు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల, రాజాపూర్, మూసాపేట, దేవరకద్ర, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : అమ్రాబాద్, పదర, బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, గట్టు, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757